చంద్రబాబువి నోటి మాటలే

చేతల్లో అమలు చేసిన హామీలేవీ? - రాష్ట్రంలో దీన స్థితిలో రైతుల పరిస్థితి
- స్వామినాథన్ సిఫార్సును కేంద్రం అమలు చేయాల్సిందే
- ఒక్కమారు బ్యాంకు రుణాలను మాఫీ చేయాలి - రైతాంగ సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తాం
- అఖిల భారత రైతు సంఘం ఆవిర్భావ వేడుకల్లో రాష్ట్ర అధ్యక్షులు గుజ్జుల ఈశ్వరయ్య వ్యాఖ్య

విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

శనివారం 12 ఏప్రిల్ 2025 8 పేజీలు

చంద్రబాబు మాటలకు.. చేతలకు ఏమాత్రం పొంతన లేకపోయిందని రాష్ట్ర రైతాంగానికి ఇచ్చిన ఏ హామీని నెరవేర్చలేదని ఏపీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుజ్జుల ఈశ్వరయ్య మండిపడ్డారు. రాష్ట్రంలో రైతులు అప్పుల్లో పుట్టి, అప్పుల్లో జీవించి, అప్పుల్లోనే మరణిస్తున్న పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం తిరుపతి సీపీఐ కార్యాలయం వద్ద రైతు సంఘం ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

- వార్త మెయిన్ పేజీలో

మహిళా విద్య కోసం పోరాడిన మహనీయుడు..

మహాత్మా జ్యోతిరావు పూలే

మనువాద భావాలను నాడే వ్యతిరేకించిన పూలే - మహాత్మా పూలే ఆశయాలను కొనసాగిద్దాం
సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య

విశాలాంధ్ర -తిరుపతి: దేశంలో మనువాద భావజాలాన్ని పెద్ద ఎత్తున వ్యతిరేకించి మహిళా విద్య కోసం పోరాడిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య స్పష్టం చేశారు. శుక్రవారం మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా తిరుపతి బాలాజీ కాలనీలో ఉన్న పూలే విగ్రహానికి సిపిఐ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య మాట్లాడుతూ దేశంలో బడుగు బలహీన వర్గాల బాధలను తన బాధలుగా గుర్తించి సమ సమాజ నిర్మాణం కోసం సత్యశోధక సంస్థను నిర్మించి సమ సమాజ నిర్మాణం కోసం పోరాటం చేశాడని అన్నారు ప్రధా నంగా మహిళలకు విద్య కోసం అహర్నిశలు పోరాడి మొదటగా వారి శ్రీమతికి విద్య నేను నేర్పి మహిళలం దరికీ విద్య నేర్పించడానికి ఈ దేశానికి మొదటి పంతులమ్మగా తయారుచేసిన గొప్ప మానవతావాదని కొనియాడారు. మనువాద భావజాలాన్ని నాడే వ్యతిరేకించి పోరాటం చేశాడని గుర్తు చేశారు మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలను ఆలోచనలను ఈ దేశంలో ఉన్న ప్రతి మనిషి ముందుకు తీసుకోవడానికి నడుం కట్టాలని అప్పుడే మహాత్మ జ్యోతిరావు పూలేకు నిజమైన నివాళులన్నారు. నేడు మతో న్మాద శక్తులు దేశంలో అసమానతలను సృష్టిస్తూ ప్రజల మధ్య వ్యత్యాసాలను బలపరుస్తున్నారని ఇది ఈ దేశానికి మంచిది కాదని భారతదేశం భిన్నత్వంలో ఏకత్వం కలిగిన లౌకిక రాజ్యాంగ హక్కులను భంగం కలిగిస్తున్నదని ఇది బిజెపి ప్రభుత్వానికి మంచిది కాదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి, జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య, కే.రాధాకృష్ణ, నగర కార్యదర్శి జె.విశ్వనాథ్, ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యదర్శి కే.శివారెడ్డి, బండి చలపతి ఉదయ్ కుమార్, ప్రవీణ్,ఎన్.డి.రవి , కే.వై.రాజా ఎన్.శివ, ఎం.రామ కృష్ణ,మహేంద్ర,అల్లాబక్షు,వెంకటేష్,సురేష్,సుబ్బు,లాజర్, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

మహత్మ జ్యోతిరావు పూలేకు ఘన నివాళి

విశాలాంధ్ర - చిత్తూరు: మహాత్మ జ్యోతిరావు పూలే 199 జయంతి సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ.రామనాయుడు, జిల్లా కార్యదర్శి ఎస్.నాగరాజు, జిల్లా సహాయ కార్యదర్శి టి.జనార్ధన్‌ల నాయకత్వంలో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళు లర్పించారు.

వార్త 2వ పేజీలో

మహాత్మా జ్యోతిబా పూలే వ్యక్తి కాదు మహాశక్తి

- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

విశాలాంధ్ర - చిత్తూరు: వెనుకబడిన వర్గాల అభివృద్ధికి మహాత్మా జ్యోతిబా పూలే ఎనలేని కృషి చేశారని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం జ్యోతిబా పూలే 199 వ జయంతిని పురస్కరించుకుని చిత్తూ రు పట్టణం గాంధీ విగ్రహ కూడలి నందు ఏర్పాటు చేసిన జ్యోతిబా పూలే విగ్ర హానికి జిల్లా కలెక్టర్ పూల మాల లు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ విలే కరులతో మాట్లాడుతూ మన దేశంలో వెనుకబడిన వర్గాల వారి ఆశాజ్యోతిగా జ్యోతిబా పులే ఉన్నారని

2లో

రైతాంగం పట్ల కూటమి ప్రభుత్వం చిన్న చూపు

- ఏపీ రైతు సంఘం నాయకులు

విశాలాంధ్ర - చిత్తూరు: జిల్లా కేంద్రమైన చిత్తూరు నగరంలో శుక్రవారం నిర్వహించిన మామిడి రైతుల సదస్సు కేవలం కూటమి సభ లాగా జరిగిందే తప్ప రైతాంగ సమస్యల పట్ల, ఎలాంటి పరిష్కార మార్గాలు చూపలేదని ఏపీ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ.రామానాయుడు, జిల్లా అధ్యక్షులు డాక్టర్ టి.జనార్ధన్‌లు ఆరోపించారు. ఎంతో ఆర్భాటంగా మామిడి రైతుల సదస్సు ఏర్పాటుచేసిన, జిల్లా ఇన్చార్జి మంత్రి , ఐదుగురు ఎమ్మెల్యేలు గైర్హాజరు కావడం రైతుల పట్ల ఈ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి తెలియజేస్తుం దని తెలిపారు. సభలో పలు రైతు సంఘ నేతలు పాల్గొ న్నప్పటికీ, వారికి ఎవరికీ మాట్లాడేందుకు జిల్లా ఉద్యాన శాఖ అధికారులు ఏకపక్షంగా నిర్లక్ష్య ధోరణితో వ్యవహరించడం దుర్మార్గమ న్నారు. జిల్లాలో ప్రతి సంవత్సరం, కలెక్టర్ ఇతర అధికారులు మామిడి రైతులకు గిట్టుబాటు ధర విషయంలో చేసిన సూచ నలు, గుజ్జు ఫ్యాక్టరీ యజమాన్యం పెడ చెవిని పెట్టడం షరా మామూలవుతోందన్నారు. ఈ పరిస్థితిలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ప్రతిపక్షాలు, పలు రైతు సంఘాల,సూచనలతో పటిష్టమైన చర్యలు తీసుకోవాల్సి ఉండగా, రైతు సంఘ నేతలకే మాట్లాడేందుకు అవకాశం లేకపోవడం, ఉద్యా న శాఖ నిర్లక్ష్య వైఖరి బహిర్గతమైందన్నారు.

2లో

పూలేకు ఘన నివాళి

(మొదటి పేజీ తరువాయి) ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ.రామానాయుడు మాట్లాడుతూ భారతదేశంలోని మొట్టమొదటిగా మహాత్మా అని పిలవ బడే మహా మనిషి మహాత్మ జ్యోతిరావు పూలే అని కొనియాడారు. బడుగు బలహీన వర్గాల కోసం, వెనుకబడిన వర్గాల కోసం, తాడిత పీడిత ప్రజల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషిచేసిన మహా పురుషుడు మహాత్మ జ్యోతి రావు పూలే అన్నారు. దేశంలోనే మతోన్మాదానికి వ్యతిరేకంగా, కులరహిత సమాజం కోసం మను సంస్కృతికి వ్యతిరేకంగా, కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ చదువుకోవాలని ప్రత్యేక ంగా మహిళలు చదువు కోవాలని ఆ రోజుల్లోనే పోరాటం చేసిన మొట్ట మొదటి మహనుభావుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని కొనియాడారు, మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయకుండా తుంగలో తొక్కుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మతోన్మాదాన్ని ప్రోత్సహిస్తూ కులాలు మతాల మధ్య చిచ్చు పెడుతూ తన అధికారాన్ని నిలబెట్టుకోవడం చూస్తున్నారు తప్ప ప్రజలకు చేసింది ఏం లేదని విమర్శించారు వక్ఫ్ ఆస్తులను కార్పొరేట్ సంస్థలైన ఆదాని,అంబానీ లకు కట్టబెట్టడానికి ఈ చట్టాన్ని తీసుకొచ్చిందని విమర్శిం చారు. మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగించే విధంగా సిపిఐ,ప్రజా సం ఘాల నాయకులు,కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్.నాగరాజు, జిల్లా సహాయ కార్యదర్శి టి. జనార్ధన్, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం తిరుపతి జిల్లా కార్యదర్శి బెల్లంకొండ శ్రీనివాసులు, చిత్తూరు జిల్లా ఏ పీ రైతు సంఘం కార్యదర్శి కందుల మునిరత్నం నాయుడు చిత్తూరు జిల్లా పార్టీ నాయకులు కే.మణి, కే. విజయ్ గౌరి, ఏ. జమీలాభి, బి.కుమారి, డిహెచ్పిఎస్ జిల్లా కార్యదర్శి టి సి మహేష్ హెచ్. బాలాజీ రావు, చాంద్ బాషా,పి.గజేంద్రబాబు, ఎన్. జలంధర్ పాల్గొన్నారు.

మహాత్మా జ్యోతిబా పూలే వ్యక్తి కాదు మహాశక్తి

(మొదటి పేజీ తరువాయి) తెలిపారు. జ్యోతిబా పులే జయంతి సందర్భంగా ఆయన చేసిన కృషిని మనమందరం గుర్తుకు తెచ్చుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఘనంగా జ్యోతిబా పులే 199 వ జయంతి కార్యక్రమం ను అధికారి కంగా నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమం ద్వారా దాదాపు 500 మందికి ప్రభుత్వం తరపున రుణాల మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. బిసి ల ఆర్థికాభివృద్ధికి భవిష్యత్తులో తీసుకోవలసిన కార్యాచరణ కూడా రూపొందించడం జరుగుతున్నదన్నారు. జిల్లాలో బిసి వర్గాల వారి భూ సమస్యలు, పట్టాలకు సంబంధించి ఉన్న సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారిస్తామని, 7 మండలాలలో బి సి లకు సంతృప్తి స్థాయిలో పట్టాల మంజూరు కార్యక్రమం చేస్తామని,బిసి కాలనీలలో మౌలిక సదుపా యాల కల్పన చేస్తామన్నారు. ఈ కార్యక్రమం లో ఈడీ బీసీ కార్పొరేషన్ శ్రీదేవి, ఇన్చార్జ్ బీసీ సంక్షేమ శాఖ అధికారి మునీంద్రయ్య,ఎం హెచ్ ఓ లోకేష్, నాయకులు షణ్ముగం,ఆట్లూరి శ్రీనివాసులు,బీసీ నాయ కులు, తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వం చిన్న చూపు

(మొదటి పేజీ తరువాయి) రైతాంగం పట్ల రైతు నేతల పట్ల నిర్లక్ష్య ధోరణి కొన సాగిస్తే ఈ ప్రభుత్వానికి బీటలు రావడం ఖాయం అన్నారు. జిల్లా కలెక్టర్, పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్ లకు వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కె. ముని రత్నం నాయుడు. బెల్లం కొండ శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

ఏపీఎస్పీడీసీఎల్‌లో ఘనంగా శ్రీసీతారాముల కళ్యాణం

విశాలాంధ్ర - తిరుపతి రూరల్ : ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీఎస్పీడీసీఎల్) కార్పొరేట్ కార్యాలయంలో శుక్రవారం శ్రీసీతారా ముల కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహో త్సవం ఉదయం పూజా కార్యక్రమంతో ప్రారంభమైంది. అనంతరం వేద పండి తుల మంత్రోచ్ఛారణల మధ్య సంప్రదాయబద్ధంగా జరిగిన శ్రీ సీతారాముల వివాహ వేడుక సందర్భంగా ఏపీఎస్పీడీసీఎల్ కార్యాలయం ఆధ్యాత్మికతతో నిండిపోయింది. సంస్థ ఉద్యోగులు సంప్రదాయ దుస్తులను ధరించి తమ కుటుంబ సభ్యులతో పాల్గొని శ్రీ సీతారాముల వారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్పీడీసీఎల్ చైర్మన్,మేనేజింగ్ డైరెక్టర్ కె.సంతోష రావు, డైరెక్టర్లు (ఎఫ్ఏసి) వై.లక్ష్మీ నరసయ్య, పి.అయూబ్ ఖాన్,చీఫ్ జనరల్ మేనేజర్లు జె.రమణాదేవి, పి.హెచ్.జానకిరామ్.ఆర్.పద్మ, ఎన్.శోభా వాలెంటీనా,చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ కె. జనార్ధన్ నాయుడు,జనరల్ మేనేజర్లు ప్రసాద్,వెంకటరాజు,కృష్ణారెడ్డి, మురళి,రామచంద్రరావు,సురేంద్ర రావు, శ్రీకాంత్,నరేంద్రనాథ్, మురళి కుమార్,ఎస్ఇ/సివిల్ (ఇన్చార్జ్) తిరుమల రావు, సూపరింటెండింగ్ ఇంజనీర్ విజయన్,ఇతర అధికారులు, సిబ్బంది,కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

జిల్లాలో మామిడి ఉత్పాదకత పెంచాల్సిన అవసరం ఉంది

- రాష్ట్ర ఉద్యాన, పట్టు పరిశ్రమల శాఖల డైరెక్టర్

ఉద్యాన పంటల సదస్సులో మ్యాంగో బోర్డు ఏర్పాటుకు తీర్మానం

విశాలాంధ్ర - చిత్తూరు: జిల్లాలో మామిడి పంట సాగు విస్తీర్ణం పెరిగిందని, ఉత్పాదకత పెంచాల్సిన అవసరం ఉందని రాష్ట్ర ఉద్యాన, పట్టు పరిశ్రమల శాఖల డైరెక్టర్ . శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం చిత్తూరు పట్టణం లోని ఎన్ పి సి పెవిలియన్ నందు మామిడి రైతులు,కొనుగోలుదారులతో నిర్వహించిన ఉద్యాన పంటల సదస్సు కు ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉద్యాన, పట్టు పరిశ్ర మల శాఖల డైరెక్టర్,జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్,జెడ్పీ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు లతో పాటు చిత్తూరు నగర మేయర్ అముద,పూతలపట్టు శాసనసభ్యులు కె.మురళి మోహన్,చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత తదితరులు కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో భాగంగా ఏర్పాటు చేసిన స్టాల్స్ ను అతిథులు ప్రారంభం చేసి సందర్శించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉద్యాన, పట్టు పరిశ్రమల శాఖల డైరెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అవసరమైన మేర మామిడి పంట విస్తీర్ణం జరిగిందని, ఉత్పాదకత పెంచాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో ఒక హెక్టార్ కు 12 మెట్రిక్ టన్నులు ఉండగ , దేశంలోని గుజరాత్ లాంటి రాష్ట్రాలలో ఒక హెక్టార్ కు 15 వేల మెట్రిక్ టన్నులు ఉత్పాదకత ఉన్నదని,ప్రపంచ వ్యాప్తంగా చూస్తే మన దేశంలో ఒక హెక్టార్ కు సుమారు 9 మెట్రిక్ టన్నులు ఉండగా బ్రెజిల్ లాంటి దేశాలలో 20 నుండి 25 మెట్రిక్ టన్నులు ఉత్పాదకత ఉన్నదన్నారు. మామిడి పంటతో పాటు ఇతర ఉద్యాన పంటల ఉత్పాదకత, మార్కెటింగ్, ప్రాసెసింగ్, గిట్టుబాటు ధరల పై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. ఆర్థిక ఇబ్బందులున్న నేపథ్యంలో కూడా రాష్ట్ర ప్రభుత్వం ఉద్యాన పంటల సాగుకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నదని, గత 6 నుండి 7 నెలల కాలంలో లక్ష హెక్టార్లకు మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు అమలు చేశామని, దేశ స్థాయిలో గత సంవత్సర కాలంలో 1.12 లక్షల హెక్టార్లకు మైక్రో ఇరిగేషన్ అమలు చేసి దేశంలో ప్రథమ స్థానంలో నిలిచామన్నారు. ఉత్పాదకత లేని మామిడి తోటలను తిరిగి పునరుజ్జీవం చేసేలా,పంట తెగులు నివారణ పై శాస్త్రజ్ఞులతో పరిశోధనలు చేయిస్తున్నామని, బయో లిక్విడ్ వాడకం ద్వారా భూసారం పెంచగలిగితే ఉత్పాదకత పెరిగే పరిస్థితి ఉందని,తద్వారా గతంలో రూ. 5వేల వరకు ఆదాయం పొందే రైతు రూ.30వేల వరకు ఆదాయం చూడొచ్చన్నారు. మామిడి పంట ఉత్పాదకత తో పాటు మార్కెటింగ్, ప్రాసెసింగ్, ప్రకృతి విపత్తు సమయంలో రైతులను ఆదుకోవడం పై ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. మొదటిసారిగా మామిడి పంటకు ఇన్సూరెన్స్ చేయడం జరుగుతున్నదని, 20 వేల మంది రైతుల ద్వారా ఇన్సూరెన్స్ కార్యక్రమం చేశామన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ఉత్పత్తి పరంగా, నాణ్యతా పరంగా చిత్తూరు జిల్లా మామిడికి చాలా ప్రాధాన్యత ఉన్నదని,రాష్ట్ర ప్రభుత్వం మామిడి రైతులకు అండగా ఉంటుందని తెలిపారు. జిల్లాలో దాదాపు 75 వేల మంది రైతులు మామిడి పంటపై ప్రధానంగా ఆధారపడి ఉన్నారని, దాదాపు 90 వేల హెక్టార్లలో ఉద్యాన పంటలు ఉండగా అందులో 70 వేల హెక్టార్ల వరకు మామిడి పంట ఉందని తెలిపారు. గత 10 సంవత్సరాల కాలంలో చెరకు, వేరుశనగ రైతులు మామిడి పై అధిక దృష్టి సారించడంతో మామిడి పంట సాగు విస్తీర్ణం పెరిగిందని,ఎం జి ఎన్ ఆర్ ఈ జి ఎస్ కింద పంట విస్తీర్ణం పెంచడానికి సహకారం అందించామన్నారు.ప్రతి సంవత్సరం 10 నుండి 15 శాతం మామిడి పంట సాగు విస్తీర్ణ%శీ% పెరుగుదల ను గుర్తించడం జరిగిందన్నారు. ఉత్పాదక, మార్కెటింగ్, గిట్టుబాటు ధర,ప్రాసెసింగ్ అంశాలలో మెరుగుపడాల్సిన అవసరం ఉందన్నారు. మామిడి సీజన్ కు ముందు సీజన్ సమయంలో తీసుకోవలసిన మెళకువలు, ప్రభుత్వ ఋణాలు, సబ్సిడీ వివరాలు వివరించడం జరుగుతుందన్నారు. గత 9 నెలల కాలంలో చిత్తూరు జిల్లాకు 10 వేల మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు లు మంజూరు చేసిందని, ఆర్ కె వి వై మరియు ఎం ఐ డి హెచ్ కింద రాష్ట్రంలో అత్యధికంగా జిల్లాకు రూ.20 కోట్లు సహాయం అందించడం జరిగిందని,రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరం రూ.25 కోట్లతో మామిడి పంట విస్తరణ,క్లస్టర్ డెవలప్మెంట్ కార్యక్రమాలు చేపట్టనున్నామన్నారు. చిత్తూరు మామిడి ఉత్పత్తి పరంగా,నాణ్యతా పరంగా మెరుగ్గా ఉన్నందున ఇతర రాష్ట్రాలు మరియు దేశాల నుండి కొనుగోలుదారులు చిత్తూరు మామిడి పై పెట్టుబడికి ముందుకు వస్తున్నారని, ఇది శుభపరిణామం అన్నారు. చిత్తూరు ఉద్యాన పంటల పెంపకం సదస్సు ద్వారా మామిడి రైతులకు, కొనుగోలుదా రులకు మరింత అవగాహన పెంచగలమని ఆశిస్తున్నామన్నారు. పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్ మాట్లాడుతూ మామిడి రైతుల శ్రేయస్సు కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నేతలు రైతు సంఘం నాయకులు జిల్లాలో మ్యాంగో బోర్డు ఏర్పాటుకు తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ అదనపు సంచాలకులు హరినాథ్ రెడ్డి, ప్రాజెక్ట్ డైరెక్టర్ మైక్రో ఇరిగేషన్ వెంకటేశ్వర్లు,ఉద్యాన శాఖ జాయింట్ డైరెక్టర్ దేవ ముని రెడ్డి,మాజీ ఎమ్మెల్సీ దొరబాబు,జిల్లా ఉద్యాన, వ్యవసాయ, ఏ పి ఎం ఐ పి, పట్టు పరిశ్రమ శాఖ ల అధికారులు మధు సూదన్ రెడ్డి, మురళీ కృష్ణ, బాల సుబ్రమణ్యం, శోభా రాణి, సైంటిస్ట్ లు సంబంధిత అధికారులు, పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు.

దేశం గర్వించే సంఘ సంస్కర్త పూలే

-బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప



విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: భారతదేశం గర్వించదగ్గ గొప్ప సంఘ సంస్కర్త జ్యోతిరావు పూలే అని బీజేపీ తిరుపతి జిల్లా మాజీ అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప అన్నారు. శ్రీకాళహస్తి పట్టణం శ్రీరామనగర్ కాలనీలో శు క్రవారం జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పూలే బలహీన వర్గాల అభ్యున్నతికి ఎలా పాటు పడ్డారో చంద్రప్ప వివరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కండ్రిగ ఉమా, పోలింగ్ బూత్ అధ్యక్షులు ప్రియాంక, అరుణ, లత, జ్యోతి పాల్గొన్నారు.

జ్యోతిరావు పూలే సేవలు ఆదర్శనీయం



విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు, సంఘసేవకులు జ్యోతీరావ్ గోవిందరావ్ పూలే ఆదర్శప్రాయులని మండల విద్యాశాఖ అధికారిణి భువనేశ్వరి అన్నారు. శ్రీకాళహస్తి మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో శుక్రవారం జ్యోతిరావు పూలే జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో భువనేశ్వరి మాట్లాడుతూ... నాటి సమాజంలో అసమానతలను రూపుమాపడంలో చొరవ చూపిన మహనీయులు జ్యోతిరావు పూలే దంపతులని అభివర్ణించారు. ఈ సందర్భంగా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శోభారాణి, సీఆర్ ఎంటీలు మునిమోహన్, గాంధీ, హేమలత, ఎంఈవో కార్యాలయ సిబ్బంది లలిత, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడమే మా ప్రభుత్వ లక్ష్యం

- టిడిపి ఇన్చార్జ్ చల్లా రామచంద్రారెడ్డి

విశాలాంధ్ర - పుంగనూరు : పట్టణ పరిధిలోని వెలుగు కార్యాలయం నందు ఎంపీడీవో లీలా మాధురి కుట్టు మిషన్ పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం రోజున ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ చల్లా రామచంద్రారెడ్డి పాల్గొని కుట్టు మిషన్ ట్రైనింగ్ కార్యక్రమాని ప్రారంభించడం జరిగింది అనంతరం కుట్టుమిషన్ల ట్రైనింగ్ చేస్తున్న 150 మంది మహిళలకు ఉచితంగా ప్రభుత్వం ద్వారా కుట్టు మిషన్లు అందివ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఈ కుట్టు మిషన్ల ట్రైనింగ్ ప్రోగ్రామ్ని ప్రారంభించి వారికి ఉచితంగా కుట్టు మిషన్లు ఇవ్వడం జరిగిందన్నారు గత ప్రభుత్వం మహిళలను నడిరోడ్డులో నిలబడితే మా ప్రభుత్వం వారందరిని ఆదుకుని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తుందన్నారు గతంలో మా నాయకులు నారా చంద్రబాబు నాయుడు డ్వాక్రా మహిళా గ్రూపులు ఏర్పాటు చేస్తే ప్రతిపక్షాలు అవివేలను చేయడం జరిగిందన్నారు కానీ ఈరోజు మహిళలే వారి కుటుంబాన్ని పోషించే స్థాయికి ఎదిగినారన్నారు ఇంతే కాకుండా మహిళలను అన్ని విధాలుగా ఆదుకోవడం కోసం రాష్ట్ర ప్రభుత్వం అన్ని సంక్షేమ కార్యక్రమాలను చేపడుతుందన్నారు ఈ కుట్టు మిషన్లను సద్వినియోగం చేసుకుని వారి కుటుంబాలను బలోపేతం చేసుకో వాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు మాధవరెడ్డి మహిళా అధ్యక్షురాలు కవిత పట్టణ కమిటీ మెంబర్లు సివిరెడ్డి రామకృష్ణంరాజు నాయకులు వెంకట ముని యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రం ఏర్పాటు

- గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్

విశాలాంధ్ర - గూడూరు : వేసవికాలం రావడంతో ప్రజల సౌకర్యార్థం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పట్టణంలో 10 చలివేంద్రాలు ఏర్పాటు చేయిస్తున్నామని అలాగే చెరువు కట్టపై వాకింగ్ ట్రాక్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే సునీల్ కుమార్ వెల్లడించారు.గూడూరు పట్టణంలోని టవర్ క్లాక్ సెంటర్ వద్ద మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ టిడిపి రాష్ట్ర నాయకులు శీలం కిరణ్ కుమార్ ప్రారంభించారు.అలాగే స్థానిక సి ఎస్ ఎం మున్సిపల్ పాఠశాలలో ఉన్న ఉర్దూ పాఠశాలను మరో పాఠశాలలో విలీనం చేయవద్దని అక్కడే కొనసాగించాలని,ముస్లింలు ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ. వేసవి కాలంలో ప్రజలు త్రాగునీటికి ఇబ్బంది పడకుండా నిత్యం రద్దీగా ఉండే టవర్ క్లాక్ సెంటర్లో చలివేంద్రం మున్సిపాలిటీ ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. అలాగే పట్టణంలో పది చలివేంద్రాలు ఏర్పాటు చేయిస్తున్నామని స్వచ్ఛంద సంస్థలు కూడా వారి వంతుగా చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు ,నాయకులు నరసింహులు, శ్రీనివాసులు రెడ్డి రహీం ,మట్టం శ్రావణి ,శ్రీదేవి,చంద్ర నిల్,తదితరులు పాల్గొన్నారు.

రేపే దుర్యోదన వధ

విశాలాంధ్ర - పెనుమూరు: పెను మూరు మండలం మండల కేంద్రం లోని పెను మూరులో ముత్యాలమ్మ ఆలయం వద్ద మహాభారత ఉత్సవాలలో భాగంగా రేపు ఉదయం ఆదివారం దుర్యోధన వద కార్యక్రమం నిర్వహిస్తామని ఆలయ ధర్మకర్త విశ్వనాథ నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్స రాలుగా ఆలయ సంప్రదాయాలను అలవర్చుకుంటూ పెనుమూరులో ముత్యాలమ్మ గుడి వద్ద మహాభారత ఉత్సవాలను ప్రతి ఏటా ఘనంగా జరుపుకుంటామని తెలిపారు. కావున ఆదివారం జరిగే దుర్యోధన కార్యక్ర మానికి చుట్టు పక్కల ఉన్నటువంటి 44 గ్రామాల ప్రజలు విరివిగా పాల్గొని జయప్రదం చేస్తారని తెలిపారు.

ఆధునిక యుగ వైతాళికుడు మహాత్మ జ్యోతిరావు పూలే

- కాంగ్రెస్ నేతల ఘన నివాళులు

విశాలాంధ్ర - తిరుపతి : మహాత్మ జ్యోతిరావు పూలే ఆధునిక యుగవైతాళికుడని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నెల్లూరు జిల్లా ఇన్చార్జ్ మాంగాటి గోపాల్ రెడ్డి అన్నారు శుక్రవారం పూలే 198వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా బాలాజీ కాలనీలోని పూలే విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు అనంతరం మాంగటి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ భారత దేశ ఆధునిక యుగ వైతాళికుడు, ప్రథమ సామాజికవేత్త మహాత్మా పూలే అని కొనియాడారు. అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలనతో పాటు,మహిళో ద్ధరణకు కృషిచేసిన గొప్ప సంఘసంస్కర్త అన్నారు. పూలే దంపతులు మహిళా విద్యకు మార్గదర్శకులని 1848 లో పూణేలో మొదటి బాలిక పాఠశాలను ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఆయన మార్గం నేడు అనుసరణీయమని చెప్పారు. పీసీసీ ప్రధాన కార్యదర్శి తమటం వెంకట నరసింహులు మాట్లాడుతూ తరతరాలుగా అన్ని రకాలుగా అణచివేతకు వివక్షకు గురైన బడుగు బలహీన వర్గాలలో ఆత్మస్థైర్యం కలిగించి వారి హక్కులపై పోరాడి, సాధికారిత కోసం కృషిచేసిన మహోన్నతుడు పూలే అని అన్నారు. సాంఘిక సమానత్వం, సామాజిక న్యాయం కోసం చైతన్యం కలిగించారని తెలిపారు. వితంతు వివాహాలను ప్రోత్సహించారని అనేక అనాధ శరణాలయాలను ఏర్పాటు చేసి,ఎందరికో ఆశ్రయం కలిగించారని వివరించారు. వితంతువులైన గర్భిణీ స్త్రీలకు పురుడుబోసి, వారి జీవితాలలో వెలుగులు నింపిన మహా మనీషి అని పేర్కొన్నారు. ఎస్సీ విభాగం జిల్లా మాజీ అధ్యక్షుడు చిత్తూరు శివశంకర్ మాట్లాడుతూ తన జీవితాంతం బడుగు బలహీన వర్గాలకు అభ్యున్నతికి స్త్రీల సర్వతోముఖాభివృద్ధికై కృషి చేసి వారి హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయిన చిరంజీవులు పూలే అని కొనియాడారు. నేటి యువత వారి జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని బడుగు బలహీన వర్గాల (బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ) సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేయటమే మనం వారికి అర్పించే నిజమైన నివాళి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీఎస్టీ విభాగం జిల్లా అధ్యక్షుడు జ్యోతీశ్వర్ నాయక్ , చంద్రగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ ఐరాల లోకేష్ రెడ్డి, ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లికార్జున, జిల్లా అధ్యక్షుడు శివబాలాజీ, బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి కళంధర్, ఎస్సీ నాయకులు బోయన బాబు, నాయకులు మోహన్ నిఖిల్, వెంకటరామయ్య, కుమార్, నవీన్, ధావన్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

టిడిపి కార్యకర్తలకు సభ్యత్వ నమోదు కార్డులు పంపిణీ

విశాలాంధ్ర - పుంగనూరు: పట్టణంలోని ఆర్ అండ్ బి బంగ్లా నందు టిడిపి పార్టీ నాయకులు కార్యకర్తలకు సభ్యత్వ నమోదు కార్డులను పంపిణీ కార్యక్రమాన్ని పట్టణ కమిటీ నెంబర్లు శ్రీకాంత్ దేశాధి ప్రకాష్ సయ్యద్ సుహేల్ భాష రామకృష్ణారాజు సివిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా నియోజవర్గ ఇన్చార్జ్ చల్లా రామచంద్రారెడ్డి పాల్గొని సభ్యత్వ నమోదు కార్డులను పార్టీ నాయకులు కార్యకర్తలకు పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ నాయకులను కార్యకర్తలను ఆదుకోవడమే లక్ష్యంగా పార్టీ అధిష్టానం సభ్యత్వ నమోదు చేసుకున్న ప్రతి కార్యకర్తకు ఐదు లక్షల బీమా సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు తద్వారా కార్యకర్తలకు నాయకులకు ఏ ప్రమాదం జరిగినా పార్టీ అండగా నిలబడి వారికి ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందన్నారు పార్టీ కార్యకర్తల వలన మన పార్టీ అధికారంలోకి రావడం జరుగుతున్నది అన్నారు కార్యకర్తలంతా ఇదేవిధంగా రానున్న రోజుల్లో మరింత సభ్యత్వ నమోదు చేయించాలని కోరుతున్నామన్నారు పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్కరు సైనికుల్లా పనిచేయాలని కోరుతున్నాం అన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు మాధవరెడ్డి నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కవిత నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ,ఎస్టీల సమస్యలను పరిష్కరించాలి

విశాలాంధ్ర - పుంగనూరు: పట్టణంలోని మండల తాసిల్దార్ కార్యాలయం నందు తాసిల్దార్ రాము ఆధ్వర్యంలో ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో మండలంలోని అన్ని శాఖల అధికారులు పాల్గొని తమ శాఖల ద్వారా ఎస్సీ ఎస్టీలకు అందుతున్న సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు ఈ సందర్భంగా కమిటీ నెంబర్ బిజెపి నాయకులు నర్సింహులు మాట్లాడుతూ పట్టణ పరిధిలో ఎక్కడ చూసినా కుక్కల బెడద అధికంగా ఉందన్నారు దీనివలన అనేకమంది వీధుల్లో ప్రయాణించలేక కుక్కల విడదతో భయపడే అవసరం ఏర్పడిందన్నారు కుక్కలు కరవడం వల్ల అనేకమంది వైద్యకాలకు పరిమితం కావడం జరిగిందన్నారు అంతేగాక పట్టణంలో ఉన్న శివారు ప్రాంతాల్లో అధికమంది ఎస్సీ ఎస్టీలు నివసిస్తున్నారు వారి కాలనీలో మౌలిక వసతులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు వారందరిని ఆదుకోవాల్సిన బాధ్యత మున్సిపల్ కమిషనర్కు కుందని ఆయన తెలియజేశారు అంతేగాక మండల పరిధిలో ఎస్సీ ఎస్టీలు మరణిస్తే మసన వాటికల్లో వేసుకునేకి అవకాశం లేకుండా పోతుందని దళిత స్మశానవాటికులను అభివృద్ధి చేసి వాటికి భూములను కేటాయించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు ముఖ్యంగా దళితులపై అత్యాచారాలు దాడులు జరుగుతున్నాయని వాటిని అరికట్టాల్సిన బాధ్యత అధికారులపై ఉందని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ కమిటీ చైర్మన్ రామయ్య ఎంపీడీవో లీలా మాధురి ఎస్సై లోకేష్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

కుమార్ నత్తంలో చలివేంద్రం ఏర్పాటు

విశాలాంధ్ర - పుంగనూరు: మండల పరిధిలోని కుమార్నత్తం పంచాయతీ పరిధిలో ఉన్న గూడూరు పల్లి గ్రామంలో నేషనల్ హైవే రోడ్డున ఎంపీడీవో లీల మాధురి అధ్యక్షతన చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ చలివేంద్రాన్ని డిపిఓ సుధాకర్ శుక్రవారం రోజున ప్రారంభించి బాటసారులకు ఉచితంగా త్రాగునీరు అందించడం జరిగింది. ఈ సందర్భంగా డిపిఓ సుధాకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వేసవి ఎద్దడి అధికంగా ఉండడం వలన రోడ్డుపైన వెళ్లే బాటసారిలకు దప్పిక తీర్చడం కొరకు ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశించడం జరిగిందన్నారు. అందువలన ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు వాహనదారులు చోదకులు బాటసారులందరూ చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకొని రాకపోకలు జరపాలని కోరుతున్నామన్నారు ఈ కార్యక్రమంలో మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

డక్కిలి మండలంలోని అన్ని గ్రామాలలో ఘనంగా శ్రీరా మనవమి వేడుకలు

విశాలాంధ్ర-డక్కిలి: డక్కిలి మండలంలోని అన్ని గ్రామా లలో శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా జరుగు తున్నాయి అందులో భాగం గా, డక్కిలి, నాగవోలు, తిమ్మాయి పాలెం గ్రామాల లో శ్రీరామ నవమి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహిస్తు న్నారు రామాలయాలకు మిరుమిట్లు గొలిపే విద్యుత్ దీపాలం కరణతో భజనలతో భక్తులు ఆనందోత్సవాల మధ్య వైభవంగా జరుగుతున్నవి. స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉభయ దాతలు భక్తి శ్రద్ధలతో నియమ నిష్టలతో రామ మందిరాలలో స్వామికి నైవేద్యం సమర్పించారు. మహిళలు తమ మొక్కులు తీర్చుకున్నారు. సాయంత్రం ప్రత్యేక పూజలు, భజనా కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

జ్యోతిరావు పూలేకు నివాళులర్పించిన జనసేన పార్టీ నేతలు

విశాలాంధ్ర- నాయుడు పేట: బీసీ సామాజిక వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతి రావు పూలే 198వ జయంతి సందర్భంగా సూళ్లూరుపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జ్ ఉయ్యాల ప్రవీణ్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు నాయుడుపేట పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద గల జ్యోతిరావు పూలే దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉయ్యాల ప్రవీణ్ మాట్లాడారు. అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధర ణకు కృషి చేసిన మహనీయుడు జ్యోతి రావు పూలే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు అట్ల కృష్ణ రావు, బాలు శెట్టి, కుంపటి శ్రీను, పవన్ కళ్యాణ్, మున్నా, శేఖర్, రాజు, పలువురు జనసైనికులు పాల్గొన్నారు.

సెంట్రలైజ్డ్ ఆర్ఓ సిస్టమ్ ప్రారంభం

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: ఏపీఎస్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో సెంట్రలైజ్డ్ ఆర్ఓ సిస్టమ్‌ను ఆ సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కె.సంతోష రావు శుక్రవారం ప్రారంభించారు. సంస్థ కార్పొరేట్ కార్యాలయంలో ఉద్యోగులకు,సందర్శకులకు తాగునీటిని అందించేందుకు వీలుగా సుమారు రూ.10 లక్షల వ్యయంతో సెంట్రలైజ్డ్ ఆర్ఓ సిస్టమ్, భవనంలోని ప్రతి అంతస్తులోనూ వాటర్ డిస్పెన్సర్లను ఏర్పాటు చేశారు.

నేడు కూడా రిజిస్ట్రేషన్, స్టాంప్స్ కార్యాలయాలు

ఉదయం 11 నుండి సాయంత్రం 5.30 గం.ల వరకు పనిచేస్తాయి

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు రెండవ శనివారం ఏప్రిల్ 12న కూడా ఉదయం 11 నుండి సాయంత్రం 5:30 గంటల వరకు రాష్ట్రంలోని అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు, డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ కార్యాలయాలు అన్ని పనిచేయాలని ఆదేశించిన నేపథ్యంలో, తిరుపతి జిల్లాలోని అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు, జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం, ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 5:30 గంటల వరకు ఈ రెండవ శనివారం ఏప్రిల్ 12న పనిచేస్తాయని జిల్లా రిజిస్ట్రార్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ శ్రీరామ్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు శాఖకు సంబంధించి రిజిస్ట్రేషన్ తో సహా అన్ని సేవలు పొందవచ్చును.

రైతులకు వ్యవసాయ యంత్ర పరికరాలు పంపిణీ చేసిన కురుగొండ్ల

విశాలాంధ్ర-వెంకటగిరి: రైతులకు వ్యవసాయ యంత్ర పరికరాలను సబ్సిడీతో స్థానిక మార్కెటింగ్ కమిటీ ఆఫీసు నందు శుక్రవారం స్థానిక శాసనసభ్యులు పురుగుల రామకృష్ణ అందజేశారు. రైతులను అన్ని విధాల ఆదుకునేది తెలుగుదేశం ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాత్రమేనని గత ఐదు సంవత్సరాలు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రైతులకు ఒక్క యంత్ర పరికరం కూడా పంపిణీ చేయలేదని రైతులకు ఎంత చేసిన తక్కువేనని ముఖ్యమంత్రి సబ్సిడీతో విత్తనాలను పురుగుమందులు కేంద్ర పరికరాలు అందిస్తున్నట్లు తెలిపారు రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించే అన్ని విధాల ఆదుకుంటామని వారి కష్టసుఖాల్లో ఈ కూటమి ప్రభుత్వం పాలు పంచుకుంటుందని ఏ రైతులకు ఏ అవసరం వచ్చినా వ్యక్తిగతంగా సహాయం చేస్తానని తెలిపారు. అనంతరం వ్యవసాయ శాఖ ఏడి నాగార్జునసాగర్ మాట్లాడుతూ వెంకటగిరి సబ్ డివిజన్ నందు వెంకటగిరి బాలాయపల్లి డక్కిలి మండలాల్లో 43 రైతు సేవ కేంద్రాలు ఒక ఇంటిగ్రేటెడ్ అగ్రికల్చర్ ల్యాబ్ ఉన్నాయని వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద నాలుగు 20 సంవత్సరానికి 120 మంది రైతులకు ఆరు పాయింట్ రూ.16.4 లక్షల రాయితీపై వ్యవసాయ యాంత్రీకణ పరికరాలు అందజేశామని ఆధునిక వ్యవసాయ వ్యవసాయ కింద వెంకటగిరి-1 డక్కిలో మూడు బాలాయపల్లిలో ఒకటి డ్రోన్లు పంపిణీ చేసినట్లు గత సంవత్సరం విత్తనాలు1258.32 క్వింటాల్ 50 శాతం రాయితీతో ఇవ్వడం అయినది సుమారు 18135 రైతులు లబ్ది పొందాలని మట్టి నమూనాలు సేకరించి రైతులకు 1945 భూమి ఆరోగ్య సూత్రాలు పంపిణీ చేయడం జరిగిందని ఈ సంవత్సరం 1987 మట్టి నమూనాల తో పాటు పరీక్ష చేయడం జరుగుతుందని మూడు రైతు సేవ కేంద్రాల ద్వారా 24 25 సంవత్సరానికి 443 మెట్రిక్ టన్నుల నాణ్యమైన ఎరువులు సరఫరా చేసామని కౌలు రైతుల కార్డులు గత సంవత్సరం 1455 ఈ సంవత్సరం 1500 వరకు నమోదు చేసినట్లు తెలిపారు రు రైతుల విశిష్ట గుర్తింపు సంఖ్య కొరకు ఇప్పటివరకు మూడు మండలాల పరిధిలో 12,596 మంది రైతులు నమోదు చేయడం జరిగిందని ప్రతి ఏడు ఈ పంట నమోదు మరియు విత్తనాల భీమా పథకం కింద అమలు చేయడం జరుగుతుందని రైతు కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులకు కనీస మద్దతు ధర కల్పించడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో వెంకటగిరి ఎంపీపీ తనుజ శివారెడ్డి మండల ఎంపీపీ వెంకటగిరి డక్కిలి బాలాయపల్లి టిడిపి పార్టీ అధ్యక్షులు పప్పు చంద్రమౌళి రెడ్డి, కోటిరెడ్డి, రాయి మస్తాన్ నాయుడు, మాజీ ఏఎంసీ చైర్మన్ లు సీసీ నాయుడు, పార్టీ నాయకులు అవార్ సత్యనారాయణ పునుగోటి విశ్వనాథం వ్యవసాయ అధికారులు సుజాత, ఇతర వ్యవసాయ అధికారులు రైతులు పాల్గొన్నారు.

బీసీ సామాజిక వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే

- మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం

విశాలాంధ్ర-నాయుడు పేట: బీసీ సామాజిక వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతి రావు పూలే అని మాజీ ఎంపీ, సూళ్లూరుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి నెలవల సుబ్రహ్మణ్యం అన్నారు. శుక్రవారం నాయుడుపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నెలవల సుబ్రహ్మణ్యం స్థానిక నాయకులతో కలిసి జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీసీ వర్గాల అభ్యున్నతి కోసం జ్యోతిరావు పూలే దంపతులు అనేక పోరాటాలు చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ శిరసనం భేటీ విజయ భాస్కర్ రెడ్డి, నాయుడుపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సన్నారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ రఫీ, తెలుగుదేశం పార్టీ నాయకులు అవధానం సుధీర్, నాగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, కరీం భాయ్ చెంచయ్య, నాన బాల సుబ్బారావు, బిరదవాడ ధనుంజయ నారాయణ, మల్లాం రవికుమార్, మైలారి రాజశేఖర్, మొండెం బాబు, వినుకొండ ధనంజయ, చెందేటి సుజాత, తుపాకుల కన్నమ్మ, పలువురు నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా పూలే జయంతి వేడుకలు

విశాలాంధ్ర-వెంకటగిరి: వెంకటగిరి జనసేన పార్టీ కార్యాలయంలో శ్రీ జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమం. జ్యోతి రావు పూలే (1827-1890) మహారాష్ట్రకు చెందిన ప్రముఖ సంఘ సంస్కర్త, ఆలోచనాప రుడు, ఉద్యమకారుడు. కులవివక్షను రూపుమా పడానికి, మహిళలు, అణగారిన వర్గాలకు విద్యను ప్రోత్సహించడానికి ఆయన చేసిన కృషికి ప్రసిద్ధి చెందారు. తన భార్య సావిత్రిబాయి పూలేతో కలిసి 1848లో భారతదేశంలో బాలికల కోసం మొదటి పాఠశాలను స్థాపించాడు. సామాజిక అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడటానికి, సమానత్వాన్ని ప్రోత్సహించడానికి జ్యోతిరావు పూలే సత్యశోధక్ సమాజ్ (సత్యాన్వేషకుల సంఘం) ను స్థాపించారు. సామాజిక న్యాయం, విద్యకు ఆయన చేసిన వారి సేవలను 198వ జయంతి సందర్భంగా వెంకటగిరి జనసేన పార్టీ కార్యాలయంలో జ్యోతిరావు పూలే ఘనంగా స్మరించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గూడూరు వెంకటేశ్వర్లు యంబాని ముని చంద్రశేఖర్, సురాయపాలెం శేఖర్, తిరుపతి పృథ్వీరాజ్, సర్వేపల్లి కోటేశ్వరరావు పాల్గొనడం జరిగింది.

మహిళలతో పులివర్తి సుధారెడ్డి ముఖాముఖి

విశాలాంధ్ర-చంద్రగిరి: చంద్రగిరి మండలం రామిరెడ్డిపల్లి పంచాయతీ కూచివారిపల్లె, ఎ.రంగంపేట పంచాయతీలలో మహిళలతో తెదేపా మహిళా నాయకురాలు శాసనసభ్యులు పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధారెడ్డి ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ముఖాముఖి కార్యక్రమానికి విచ్చేసిన మహిళలను ఆమె పేరుపేరునా అభిమానంగా ఆప్యాయంగా పలకరించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఎ.రంగంపేట పంచాయతీలో కూటమి ప్రభుత్వం వచ్చిన తొమ్మిది నెలలలో ఒక కోటి 14 లక్షల రూపాయల అభివృద్ధి పనులను చేసామని ఇంకా 4 కోట్ల 64 లక్షల రూపాయల పనులను చేయడానికి ప్రతిపాదనలను పంపివున్నట్లు తెలిపారు. గత ఐదు సంవత్సరాల వైసీపీ ప్రభుత్వ పాలనలో అభివృద్ధి అనేది 30 సంవత్సరాలు వెనక్కి వెళ్ళింది న్నారు. ముఖాముఖి కార్యక్రమానికి వచ్చిన మహిళల నుండి సమస్యలను తెలుసుకుని వాటిని త్వరితగతంగా తీర్చాలని నాయకులను ఆదేశించారు. కొన్ని సమస్యలను 24 గంటల లోపు పరిష్కరించాలని నాయకులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వ నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ భూతాన్ని తరిమి కొడదాం.. పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం: ఈఓపిఆర్డి వేణయ్య

విశాలాంధ్ర-పుత్తూరు: నారాయణ వనం మండలంలోని స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా నారాయణవనం మండలం సముదాయం గ్రామంలో శుక్రవారం సముదాయం పంచాయతీ కార్యదర్శి రవికుమార్ ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాలలో ప్లాస్టిక్ వాడకం పై జరిగిన అవగాహన కార్యక్రమంలో మండల ఈఓ పిఆర్ డి వేణయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈవోపీఆర్డి వేణయ్య మాట్లాడుతూ గ్రామంలోని తమ ఇంటి చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్లాస్టిక్ కవర్ల బదులు క్లాత్ బ్యాగులు వాడాలని తెలియజేశారు. తడి చెత్త పొడి చెత్తను వేరు చేయు విధానం పై అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ వ్యర్థాలను పెట్టు - పుస్తకాలను పట్టు నినాదంతో ప్లాస్టిక్ సహకరించిన విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు అందించారు. విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుబ్రమణ్యం రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రవికుమార్, ప్రధానోపాధ్యాయురాలు మమత, ఉపాధ్యాయురాలు ధనలక్ష్మి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

విశాలాంధ్ర-పూతలపట్టు: పూతలపట్టు మండలంలో జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈయన బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి ఉత్సవం శు క్రవారం ఉదయం 11వ తారీకు 10 గంటలకు స్థానిక పూతల పట్టు మండల్ హెడ్ కోటర్స్ నందు గల మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాల అలంకరణ వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ టీ.మునిరత్నం మాట్లాడుతూ సమాజంలో కులవ్యత అంటరానితనముపై పోరాటం చేసి వెనుకబడిన బడుగు బలహీన వర్గాలకు హక్కులు మహిళలకు విద్యా అవకాశము కల్పించిన గొప్ప సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే అని ఆయన అన్నారు. డాక్టర్ పి.జవరత్నం మాట్లాడుతూ 19వ శతాబ్దంలో ఒక జ్ఞానయోధుడు పోరాటము వల్ల ఈ దేశ ప్రజలకు చదువు సమానహక్కుగా ఉద్యమించింది దేశానికి మనకు దశ దిశ నిర్దేశం చేసి భారతదేశ ఉనికిని సామాన్యుల అస్తిత్వముగా చరిత్రను తిరగరాసిన మహాత్ముడికి పాదాభివందనములు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కూడా పాల్గొన్నారు. పూతలపట్టు మండల్ టిడిపి నాయకులు మండల కన్వీనర్ డి.దొరబాబు చౌదరి, మాజీ మండల కన్వీనర్ పి.చంద్రమౌళి, పి.షణ్ముగం, గురుస్వామి, దాము, జయ ప్రకాష్, ఏకాంబరం, మంజునాథ్, ఎంపీటీసీ విజయలక్ష్మి, దూర్వాసులు, తదితర నాయకులు పాల్గొన్నారు. దళిత నాయకులు డాక్టర్ టి.మునిరత్నం, డాక్టర్ పి.జోరత్నం, పి.మురుగేష్, ఎం.రాజేంద్రన్, షణ్ముగం, రవీంద్ర, పి.ఆనంద్, దళిత నాయకులు పాల్గొన్నారు.

మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహ ఏర్పాటుకు సహకరించండి

విశాలాంధ్ర-చంద్రగిరి: మహాత్మ జ్యోతి రావు పూలే విగ్రహ ఏర్పాటుకు అధికారులు సహకరించాలని పూలే ఆశయ సాధన సమితి సభ్యులు కోరారు. శుక్రవారం మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి ఉత్సవాలను చంద్రగిరిలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జ్యోతిరావు పూలే ఆశయ సాధన సమితి అధ్యక్షులు కె. వెంకటముని మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావుగా పూలే అంటరానితనాన్ని రూపుమాపి మరియు బడుగులకు బలహీనులకు అణగారిన వర్గాలకు మరియు వారి శ్రేయస్సు కు అనేక రకాలుగా సేవా కార్యక్రమాన్ని అందించి న ఘనత మహాత్మ జ్యోతిరావు పూలేదని అన్నారు. స్వర్ణముఖి మహిళా పరస్పర సహకార సంఘం సిఇవో సంగీతం విశ్వనాథ్ మాట్లాడుతూ పూలే మరియు సావిత్రిబాయి పూలే బలహీన వర్గాలకు చెందినటువంటి మహిళలకు, మహిళలకు అందరికీ విద్యా విధానం నేర్పించు టలో ఆ రోజుల్లో వీరిదే పైచేయి అని చెప్పారు. మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహ ఏర్పాటు చేయాలని మరియు అందుకు కొంత స్థలాన్ని కేటాయించాలని ఎమ్మార్వో ను కోరనున్నట్లు కేశవులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జ్యోతిరావు పూలే ఆశయ సాధన సమితి మండల ప్రధాన కార్యదర్శి రావూరి చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ మురగయ్య, విసిరి పాటి శంకర్, సియం కేశవులు, రామ్మూర్తి, సంగీతం దొరస్వామి, వెంకటాద్రి, టిపి ప్రసాద్ తదితరులు పాల్గొని స్వీట్లు పంచిపెట్టి సంబరాలు చేసుకున్నారు.

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రవేశానికి పరీక్ష

విశాలాంధ్ర-పూతలపట్టు: పూతలపట్టు మండలంలోని పి కొత్తకోట వద్ద గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల విద్యాలయంలో ప్రవేశానికి (2025-26) ఈనెల 13వ తేదీ న ప్రవేశ ప్రవేశ నిర్వహించనున్నట్లు పూతలపట్టు గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ కోటేశ్వరరావు తెలిపారు. ఐదవ తరగతి విద్యార్థులకు ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్నము రెండు గంటల నుండి నాలుగున్నర గంటల వరకు పరీక్ష జరుగుతుందని ఆయన తెలిపారు. అంతేకాక దరకొన్నే చేర్చుకున్న విద్యార్థులు పరీక్ష కేంద్రమునకు ఒక గంట ముందుగా చేరుకోవాలని తెలిపారు. ఐదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ విద్యార్థులు ఆన్లైన్లో వెబ్సైట్ ద్వారా ఈనెల 5 నుండి హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకోవాలన్నారు. హాల్ టికెట్ తో పాటు రెండు ఫోటోలు తప్పకుండా తీసుకొని పోవాలన్నారు. ఖచ్చితముగా హెడ్మాస్టర్ ధ్రువీకరించిన స్టడీ సర్టిఫికెట్ మరియు ఒరిజినల్ ఆధార్ కార్డు తీసుకుని రావాలని తెలిపారు. లేనియెడల పరీక్ష హాల్లోకి అనుమతించబడదని ఆయన తెలిపారు.

పారిశుద్ధ్యంపై ప్రతి ఒక్కరు శ్రద్ధ చూపాలి: ఎంపీడీవో చంద్రమౌళి



విశాలాంధ్ర-కార్వేటినగరం: ప్రతి గ్రామ పంచాయితీలో పారిశుద్ధ్య పనుల్లో ప్రతి ఒక్కరు శ్రద్ధ చూపాలని మండల అభివృద్ధి అధికారి టి.చంద్రమౌళి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కేఎం పురం గ్రామంలో రోడ్డుకి ఇరువైపులా ఉన్న పేడదిబ్బలను దూర ప్రాంతాలకు తరలించారు. అనంతరం పారిశుధ్యం మెరుగు పడితే ఆ గ్రామంలో రోగాలకు వివిధ రకాల జబ్బులకు ప్రజలు దూరంగా ఉంటారని పేర్కొన్నారు. పంచాయతీల్లో పారిశుధ్యం పై శ్రద్ధ చూపకపోతే అలాంటి వారిపై చర్యలు చేపట్టడం జరుగుతుందని ఎంపీడీవో హెచ్చరించారు. అదేవిధంగా తాగునీటి పైపులు లీకేజీలు లేకుండా చూడాలన్నారు. నీటిని వృధా చేయకుండా చూడాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఎంపీడీవో వెంట ఈవోపిఆర్డి జి.నాగరత్నమ్మ, ఇంచార్జ్ పంచాయతీ కార్యదర్శి గోపి, కేం ప్రసిత వాళ్ళ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చెట్లను కాపాడండి.. పర్యావరణాన్ని పరిరక్షించండి

విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండలానికి ఆనుకొని అటవీ ప్రాంతం ఎక్కువగా ఉన్నది. అందుకనే ఈ ప్రాంతం వేసవికాలంలో కూడా చల్లగా ఉంటుంది. వేసవికాలం కాబట్టి ఎండలకు చెట్ల కొమ్మలు, పచ్చగడ్డి కాస్త ఎండిపోయి ఉంటుంది. రహదారిలో ప్రయాణించేవాళ్లు అగ్గిపుల్లని గీసి పెడితే అడవి కాస్త బూడిదవుతుంది. ఈ క్రమంలోనే కమ్మనపల్లి నుండి బేలుపల్లి వరకు అటవీ ప్రాంతాన్ని ఎవరో దుండగులు కావాలనే కాల్ చేసినట్టు అడివి మొత్తం బూడిద పాలయింది. బాధ్యత గల ఎవరు కూడా చేయరాని ఈ పని చేయడం ఎంత పాపమో, పర్యావరణానికి ఎంత నష్టమో గ్రహించే స్థితిలో దేశ పౌరులు లేకపోవడం బాధను కలిగిస్తున్నది. గ్లోబల్ వార్మింగ్ ఎక్కువై చెట్లను నరకరాదు, చెట్లను నాటండి, నీటిని వృధా చేయకండి, అంటూ ప్రపంచ దేశాలు కోడై కూస్తుంటే, బాధ్యత లేకుండా అడవికి నిప్పంటిస్తే కాపాడడానికి దేవుడు దిగి రావాల్సిందే, దీనికి తోడుగా ఈ అటవి ప్రాంతాన్ని కాపాడడానికి ఈ పరిసర ప్రాంతాలలో అటవీ సిబ్బంది ఇంచుక మాత్రం కనబడకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నది. లక్షల రూపాయలు ఖర్చుపెట్టి కమ్మనపల్లి గురుకుల పాఠశాలకు ఎదురుగా ఉన్నటువంటి అడవికి సంబంధించిన ప్రదేశంలో ఉసిరి చింతా అల్లనేరేడు చెట్లను గతంలో నాటి పెంపు చేసి ఉన్నారు. ఇంత కష్టపడి పెంపు చేసిన వీటి ఆలనా పాలనా చూడడానికి అటవిక సిబ్బంది కానరావడం లేదని పరిసర ప్రాంత ప్రజలు తెలియజేస్తున్నారు. ఈ ప్రదేశాలలో ఆకతాయిలు మందు కొట్టడం పేకాట ఆడడం వంటి ఇతర అసాంఘిక చర్యలకు పాల్పడుతున్నట్లు తెలిసింది. ఇకనైనా సంబంధిత ఫారెస్ట్ అధికారులు ఈ అటవీ ప్రాంతాన్ని సందర్శించి కాపాడవలసినదిగా మండల ప్రజలు తెలియజేస్తున్నారు. పర్యావరణాన్ని పరిరక్షించుకో లేకుంటే రాబోవు తరాలకు మంచి వాతావరణాన్ని ఇవ్వలేకపోతాం అనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గ్రహించి మసలుకోవాలి.

గ్రామాలలో పరిశుభ్రత పాటించండి

విశాలాంధ్ర-పూతలపట్టు: జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పూతలపట్టు మండలంలోని 25 పంచాయతీ గ్రామాలలోని రోడ్లు ఇండ్ల ప్రక్కన పేడదిబ్బలు చెత్తాచెదారాలు తొలగించడం స్వచ్ఛందంగా తీసివేయాలని అలాగే పరిశుభ్రంగా ఉంచాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నాగరాజ్ ఈవోపీఆర్డి శ్రీనివాసులు పంచాయితీ కార్యదర్శులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వీధిలైట్లు ఏర్పాటు చేయండి: ఆరి శంకరయ్య

విశాలాంధ్ర-వెంకటగిరి: టెలిఫోన్ ఎక్స్చేంజ్ కార్యాలయం నుండి బొగ్గులు మెట్ట సబ్ స్టేషన్ వరకు వెంటనే ఇది లైట్లు ఏర్పాటు చేయాలని 14 వార్డ్ కౌన్సిలర్ ఆరి శంకరయ్య, వెంకటరత్నం రాజు మున్సిపల్ చైర్మన్ నక్క భానుప్రియకు వినతి పత్రాలు అందించారు. ఈ పనుల నిమిత్తం కథ కౌన్సిల్లో ఆమోదం పొంది ఉన్నందున విద్యుత్ శాఖకు నాలుగు లక్షల 76 వేల రూపాయలను ఇవ్వవలసినదిగా కోరారు.

వృద్ధులకు అన్నదానం

విశాలాంధ్ర-కార్వేటినగరం: కార్వేటి నగర్ మండలం సుద్దగుంట గ్రామానికి చెందిన భార్యాభర్తలు కీ.శే. నాగమ్మ, వెంకట స్వామి జ్ఞాపకార్థం వారి కుమా రులు యు.వెంకటేశ్వర్లు, యు.శ్రీనివాసరావు, యు.కోటేశ్వరరావు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో శుక్రవారం రాష్ వృద్ధాశ్రమంలో వృద్ధు లకు అన్నదానం వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో నాగయ్య, సూపర్వైజర్ ప్రకాష్, వృద్ధులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

ఆటో యూనియన్ జిల్లా కార్యదర్శి ఎన్.శివ డిమాండ్

విశాలాంధ్ర - తిరుపతి : తాటితోపు వద్ద శ్రీ జై హనుమాన్ వాయుపుత్ర నూతన ఆటో స్టాండ్ను ఏఐటియుసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీరాములు ప్రారంభించారు. అనంతరం ఆటో యూనియన్ జిల్లా కార్యదర్శి ఎన్. శివ డ్రైవర్లను ఉద్దేశించి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో డ్రైవర్లకు అనేక హామీలు ఇచ్చిందని వాహన మిత్ర పదహైదు వేలు ఇస్తామని అదేవిధంగా డ్రైవర్లకు 10 లక్షల వరకు చంద్రన్న బీమా ఇన్సూరెన్స్ పాలసీ తీసుకొస్తామని. ప్రైవేట్ ఫైనాన్సర్ల అధిక వడ్డీలకి గురికాకుండా డ్రైవర్లకు బ్యాంకుల ద్వారా రుణాలు ఇస్తామని డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని చెప్పి సంవత్సరం అవుతున్న డ్రైవర్లకు ఏ ఒక్క హామీను ఇప్పటివరకు అమలు చేయలేదని డ్రైవర్లు అందరూ కూటమి ప్రభుత్వానికి నమ్మి ఓట్లు వేసి గెలిపించుకున్నామని ఇప్పటికైనా ఇచ్చిన హామీలను అమలు చేయాలని లేని పక్షంలో డ్రైవర్లను చైతన్య పరిచి ఈ ప్రభుత్వాన్ని ఎండగడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు. ఎస్.పురుషోత్తం రెడ్డి. కేవై.రాజా.ఎస్. సురేష్, ఎమ్.వెంకటేష్. బి.ప్రమీల. కే.మురళినాయుడు, రామారావు, ఒంకార్, రాజశేఖర్, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

జ్యోతిరావ్ పూలే ఆశయ సాధనకు కృషి

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: నేటి సమాజంలోని ప్రతి ఒక్కరూ మహాత్మా జ్యోతిరావ్ గోవిందరావ్ పూలే ఆశయాల సాధనకు కృషి చేయాలని ఏపీ ఎస్పీడీసీఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కె.సంతోష రావు కోరారు. ఏపీఎస్పీడీసీ ఎల్ కార్పొరేట్ కార్యాలయంలో శుక్రవారం మహాత్మా జ్యోతిరావ్ పూలే జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎండి కె.సంతోష రావు మాట్లాడు తూ సమాజంలో అసమానతల నిర్మూలనకు పూలే కృషి చేశారని తెలిపారు. భారతదేశంలో ప్రముఖ సంఘ సంస్కర్తల లో ఒకరిగా ఆయన గుర్తింపు పొందారని అన్నారు. సంస్థ ఉద్యోగులందరూ మహనీయుల ఆశయాలను అనుగుణంగా నడుచుకుంటూ సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్లు (ఎఫ్ఎసి) వై.లక్ష్మీ నరసయ్య, పి.అయూబ్ ఖాన్, చీఫ్ జనరల్ మేనేజర్లు జె.రమణాదేవి, పి.హెచ్. జానకిరామ్, ఆర్.పద్మ, ఎన్.శోభా వాలెంటీనా, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ కె.జనార్ధన్ నాయుడు, జనరల్ మేనేజర్లు ప్రసాద్, వెంకటరాజు, కృష్ణారెడ్డి, మురళి, రామచంద్ర రావు, సురేంద్ర రావు, శ్రీకాంత్, నరేంద్రనాథ్, ఎస్ఇ/సివిల్ (ఇన్చార్జ్) తిరుమలరావు, బిసి ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు చలపతి తదితరులు పాల్గొన్నారు.

వైయస్సార్సీపీ నాయకుడి కుటుంబానికి పరామర్శ

విశాలాంధ్ర-పుత్తూరు: నారాయణ వనం సత్యవేడు నియోజకవ ర్గంలో నారాయణవనం మండలం తిరువట్టం గ్రామం పంచాయతీకి చెందిన దళితవాడ లో సీనియర్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ ఇ.సొరకాయలు తమ్ముడు ఇ.సుబ్రహ్మణ్యం అనారోగ్యంతో బాధపడుతూ ఆయన తుది శ్వాస విడిచారు ఆయన మృతి చెందడంతో కుటుంబ సభ్యులను శుక్రవారం ఉదయం సత్యవేడు నియోజకవర్గం నూక తోటి రాజేష్ ఉమ్మడి జిల్లా క్రియాశీల కార్యదర్శి టి.రాకేష్ కిరణ్ పరామర్శించి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మీకు కుటుంబ సభ్యులకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ మండల ఎంపీపీ దివాకర్ రెడ్డి వైస్ ఎంపీపీ శివశంకర్ మండల ఎంపీటీసీలు శంకరయ్య రవి గోపాల్ దొరస్వామి గ్రామ సర్పంచులు నాగూర్ మురళి ధర్మయ్య సాయి రవి ఎలుమలై పళని రెడ్డి నాయకులు తిరువంగడం అర్జున్ రెడ్డి కుమార్ కేశవులు రజిని చీరాలయ్య అశోక్ గోవిందస్వామి గోపి కార్యకర్తలు తదితరు పాల్గొన్నారు.

ఆక్రమించిన స్థలానికి గిట్టుబాటు ధర చెల్లించాలి

విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండల కేంద్రంలోని బెంగుళూరు టు చెన్నై లింకు బస్టాండు కొరకు స్వాధీన పరుచు కున్న స్థల యజమానులు తమ స్థలాలకు సరైన ధరను చెల్లించాలని స్థలం వద్ద బైఠాయించారు. ఈ సందర్భంగా వైయస్సార్సీపి నాయకులు మొగసాల కృష్ణమూర్తి, మొగసాల రెడ్డప్ప, ఎంఆర్ఓతో చర్చలు జరపడం జరిగినది. ఈ విషయమై మండల రెవెన్యూ అధికారి మాధవ రాజును వివరణ కోరగా చెన్నై టూ బెంగళూరు లింకు బస్టాండ్ కు సంబంధించి పొలాలు, స్థలాలు,ఇచ్చిన వారికి డబ్బులు వారి ఖాతాలలో జమ చేయడం జరిగిందని 20 నుండి 25 మంది వరకు మాత్రం తమకు ఇచ్చినటువంటి డబ్బు చాలదని, సరైన ధరలు నిర్ణయించి తమకు న్యాయం చేయాలని, తెలియజేశారని ఆయన తెలిపారు. నాలుగు సంవత్సరాల పూర్వమే స్థలదాతలకు నోటీసులు ఇచ్చి వారి ఖాతాలలో ప్రభుత్వం నిర్ణయించినటువంటి నగదును జమ చేయడం జరిగిందని, ఇంకను కలెక్టర్‌తో సంప్రదించి వారికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. యధాతథంగా చెన్నై బెంగళూరు లింకు బస్టాండు పనులు సాఫీగా జరుగుతాయని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు.

చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు పట్టణంలోని స్థానిక టవర్ క్లాక్ వద్ద ఉన్న డిఎస్ఆర్ మొబైల్స్ ఏడవ వార్షికోత్సవం సందర్భంగా ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్ మాట్లాడుతూ డిఎస్ఆర్ మొబైల్స్ పట్టణంలో నాణ్యమైన ఫోన్లను అందించి తక్కువ ధరలకు ప్రజల వద్దకు తీసుకువచ్చిందని డిఎస్ఆర్ అధినేత సుధీర్ ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఆర్ మొబైల్స్ అధినేత సుధీర్ సెక్రటరీ జి.చంద్ర శేఖర్ వాకాటి రామ్మోహన్రావు, ప్రభాకర్, కె.ఆర్.ఎం, పయ్యావు మురళి నాయుడు, రాము గ్రానైట్ ప్రభాకర్, కృష్ణారెడ్డి, కోట వెంకటేశ్వర్లు, శ్రావణ్, నాగేంద్ర విజయ్, పవన్ పాల్గొన్నారు.

సూళ్లూరుపేటలో మెగా రక్తదాన శిబిరం

విశాలాంధ్ర-సూళ్లూరు పేట: వేసవి కాలంలో బ్లడ్ బ్యాంకుల్లో రక్త కొరత ఏర్పడుతున్న పరిస్థితుల్లో, సామాజిక బాధ్యతగా సూళ్లూరుపేట పట్టణం లోని మున్సిపల్ ఆఫీసు ప్రాంగణంలో మెగా స్వచ్ఛంద రక్తదాన శిబిరం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో సుమారు 30 మంది దాతలు పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఒక్కొక్క రక్తదానం మూడు ప్రాణాలను కాపాడగలదని గుర్తు చేస్తూ, రక్తదాతలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. ఈ శిబిరాన్ని మెగా స్వచ్ఛంద రక్తదాతలు సంఘం, చిరంజీవి సేవా సంఘం సంయుక్తంగా నిర్వహించాయి. ఈ శిబిరంలో చిరంజీవి సేవా సంఘం సభ్యులు, హేమంత్ కుమార్ శర్మ, బురక లీల మోహన్, సుమన్, రెడ్ క్రాస్ మోటివేటర్ మధుసూదన్ రావు, అలాగే అనేకమంది మిత్రులు, రక్తదాతలు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు. మా స్ఫూర్తి డా. పద్మవిభూషణ్ మెగాస్టార్ చిరంజీవి చేసిన సేవా కార్యాలు, ప్రజల పట్ల ప్రేమ మా అందరికీ మార్గదర్శిగా నిలుస్తున్నాయి. అదే స్ఫూర్తితో ఈ రక్తదాన శిబిరం విజయవంతంగా నిర్వహించబడిందని హేమంత్ కుమార్ శర్మ తెలిపారు.

నేడి విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర-కార్వేటి నగరం: కారు పెట్టి నగరం విద్యుత్ సబ్ డివిజన్ పరిధిలోని కార్వేటి నగరం, వెదురుకుప్పం, శ్రీ రంగరాజపురం మండలాల్లో శనివారం ఉదయం 10 గంటలనుండి 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు విద్యుత్ ఏడిఈ చంద్రబాబు పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యుత్ ఏడి మాట్లాడుతూ రెండవ శనివారం విద్యుత్తు సబ్ స్టేషన్ లపరిధిలోని మరమ్మతులు చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. వాటి కోసమే విద్యుత్ సరఫరా రెండు గంటలపాటు విద్యుత్ వినియోగదారులకు తెలియజేశారు. ఇందుకు సహకరించాలని కోరారు.

ఏఐటియుసి ఆధ్వర్యంలో రేణిగుంట గ్రామపంచాయతీ కార్మికుల పోరాటం విజయవంతం

విశాలాంధ్ర-రేణిగుంట: ఏఐటియుసి ఆధ్వర్యంలో రేణిగుంట గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె మూడవ రోజు కూడా కొనసాగింది ఇంచార్జ్ డివిల్పిఓ సురేష్ నాయుడు హాజరై ఏఐటియుసి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చంద్రశేఖర్ రెడ్డి రాధాకృష్ణ యూనియన్ నాయకులతో చర్చలు జరిపారు చర్చలు ఫలప్రదంగా జరిగాయి వ్రాతపూర్వక హామీతో సమ్మెను విరమించి రేపటి నుండి విధుల్లోకి వెళ్తున్నట్లు నాయకులు ప్రకటించారుఈ సందర్భంగా నాయకులు రాధాకృష్ణ చంద్రశేఖర్ రెడ్డిలు మాట్లాడుతూ రేణిగుంట గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు చాలా కాలంగా పెండింగ్ లో ఉన్నాయని జిల్లా పంచాయతీ అధికారి కూడా హామీ ఇచ్చినా స్థానికంగా అమలు జరగటంలేదని వీటిపై గత్యంతరం లేని పరిస్థితుల్లో పంచాయతీ కార్మికులు ఏఐటియుసి ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా సమ్మె నిర్వహించి విధులను బహిష్కరించడం జరిగిందని ఇంచార్జ్ డివిల్పిఓ సురేష్ నాయుడు వచ్చి సమస్యలపై చర్చించడం జరిగిందని ఈ నెల నుండి పెరిగిన 15 వేల రూపాయల వేతనాన్ని ఇస్తున్నామని 16 మంది పీఎఫ్ అకౌంట్లో ఉన్న చిన్నపాటి పొరపాట్లను సవరించడం కోసం పంచాయతీను పూర్తిగా ఈ పని కోసం కేటాయిస్తామని ఈనెల ఆఖరులోపు పరిష్కారానికి చర్యలు తీసుకుం టామని తక్షణమే గుర్తింపు కార్డులు అందరికీ సరఫరా చేస్తామని సర్పంచ్ ఊర్లో లేని కారణంగా సర్పంచ్ వచ్చిన వెంటనే పంచాయతీ కార్మికులకు ఇవ్వవలసిన యూనిఫామ్ సోపులు, షూస్ కొబ్బరి నూనె ఇతర వస్తువులన్నిం టిని సిద్ధం చేశామని వెంటనే అవి కూడా ఇస్తామని రాతపూర్వకంగా హామీ ఇవ్వడంతో పంచాయతీ కార్మికులందరూ అంగీకరించడం జరిగిందని అందుకోసం రేపటినుండి పంచాయతీ కార్మికులు విధులు లో పాల్గొంటారు అని వారు ప్రకటించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డి పంచాయతీ కార్యదర్శి ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి వైవెన్ మనీ ప్రజాసంఘాల నాయకులు మండల కార్యదర్శి కార్తిక్ నాయకులు మురళి భాను శ్రీనివాసులు. పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు చంద్రకళ సుబ్బరాజు, రమణ పురుషోత్తం షణ్ముగం వెంకటమ్మ మరియు గ్రామ పంచాయతీ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సామాజిక సంస్కరణోద్యమంలో జ్యోతిరావు పూలేది కీలక పాత్ర

విశాలాంధ్ర-సత్యవేడు: సామాజిక సంస్కరణ ఉద్యమంలో జ్యోతిరావు పూలే కీలక పాత్ర పోషించినట్టు సత్యవేడు జ్యోతిరావు పూలే బాలుర గురుకుల పాఠశాల తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ సురేష్ గుర్తు చేశారు.శుక్రవారం పాఠశాల ప్రాంగణంలో పాఠశాల ప్రధాన ఆచార్యులు సత్యనారాయణ ఆధ్వర్యంలో 198 జ్యోతిరావు పూలే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ సురేష్ మాట్లాడుతూ అణగారిన వర్గాలకు విద్యను అందించడలో జ్యోతిరావు పూలే కృషి ఎనలేనిది అన్నారు. ఇందులో భాగంగానే పూణేలో తొలిసారిగా స్వదేశీ బాలికల పాఠశాలలను ప్రారంభించినట్టు ఆయన చెప్పారు. ప్రధానంగా శిశుహత్య రేటును తగ్గించే ప్రయత్నంలో అనాథ ఆశ్రమాన్ని స్థాపించారన్నారు. స్త్రీల అనుచివేతకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమానికి ఆయన నాయకత్వం వహించినట్టు ఆయన గుర్తు చేశారు. దీంతోపాటు సామాజిక అన్యాయాల సమస్యలకు వ్యతిరేకంగా పోరాడినట్టు ఆయన స్పష్టం చేశారు. కుల వివక్షతకు వ్యతిరేకంగా అందరికీ సమాన అవకాశాలు అందాలన్న ఉద్దేశంతో పోరాటం చేసినట్టు చెప్పారు. తదనంతరం విద్యార్థుల తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ సురేష్, పాఠశాల ప్రధానాచార్యులు సత్యనారాయణ, ఉపాధ్యాయులు పలువురు జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రుల కమిటీ కోఆప్షన్ సభ్యులు దినకరన్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగిద్దాం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: సంఘ సంస్కర్త జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగిద్దామని టీడీపీ పట్టణ అధ్యక్షులు విజయకుమార్ పిలుపునిచ్చారు. శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి సూచనల మేరకు శుక్రవారం ఎన్టీఆర్ భవన్ లో పట్టణ బీసీ అధ్యక్షుడు పోలూరు శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో పూలే 199వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విజయకుమార్ మాట్లాడుతూ... బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన గొప్ప సంఘ సంస్కర్త పూలే అని కొనియాడారు. ఆయన బాటలో ప్రతి ఒక్కరూ నడవాలన్నారు. టీడీపీ ఆవిర్భావం నుంచి బీసీల అభ్యున్నతికి పాటు పడుతోందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రేణుకాదేవి, సుమతి, ప్రతాప్, మురళి, ఆర్ముగం, శివారెడ్డి, దొరబాబు, నెమళ్ళూరు సుబ్రహ్మణ్యం, మునిరాజా యాదవ్, నీంద్ర సుధాకర్ ,హిమత్ కుమార్ ,రవి, వివేక్, లోకేష్, చెన్నూరు భాస్కర్ గౌడ్, కంఠా రమేష్ గుర్రప్పశెట్టి, సతీష్, సుబ్బయ్య, గుత్తా విజయ్ కుమార్, అనిల్, షాబుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

చిత్తూరులో పాత్రికేయుల నిరసన

విశాలాంధ్ర-చిత్తూరు: పాత్రికేయులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, జర్నలిస్టులను అనగదొక్కాలని చూస్తున్న ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ పాత్రికేయులు చిత్తూరులో ఏపీయూడబ్ల్యూజే చిత్తూరు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు లోకనాథన్, మురళీకృష్ణ, చిత్తూరు ప్రెస్ క్లబ్ కార్యదర్శి కాలేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో గాంధీ విగ్రహం నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు లోకనాథన్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం జర్నలిస్టులో గొంతుపై కత్తి పెట్టి కేసులు పెట్టి లోబర్చుకోవాలని చూస్తోందన్నారు. పల్నాడులో వైఎస్ఆర్సిపి కార్యకర్త హత్యకు గురైన వార్తలు రాసినందుకు 6 మంది పాత్రికేయులతోపాటు, సాక్షి ఎడిటర్ పై క్రిమినల్ కేసులు పెట్టడం ఏ మాత్రం ఆమోదయోగ్యం కాదన్నారు. వాస్తవంగా ప్రచురితమైన వార్త నచ్చనప్పుడు దాన్ని ఖండించడము లేకుంటే న్యాయపరంగా ముందుకు వెళ్లడం చేయాలి తప్ప ఎవరో ఇచ్చిన ఫిర్యాదు పై కేసు పెట్టడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఇది ముమ్మాటికి భావవ్యక్తీకరణ ను హరించడమేనన్నారు. రాష్ట్ర డిజిపి సైతం కనీస న్యాయ సలహా తీసుకోకుండా పాత్రికేయులపై కేసు పెట్టడం మంచిది కాదన్నారు భవిష్యత్తులో ఇలాగే కొనసాగితే ప్రభుత్వానికి ప్రజలకు మధ్య ఉన్న పాత్రికేయ రంగం ఆగాతానికి తోసి వేయబడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నిరసన కార్యక్రమం అనంతరం చిత్తూరు ఆర్డీవో శ్రీనివాసులను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజే జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి అశోక్ కుమార్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జయప్రకాష్, జిల్లా కార్యవర్గ సభ్యులు సురేష్, వెంకటేష్, చిత్తూరు ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు పవన్, శివకుమార్, కార్యవర్గ సభ్యులు చంద్ర, రాజేష్, బాల గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు తిరుమలయ్య, తవణంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు జగన్నాథం, కార్యదర్శి అనంత్, కోశాధికారి జీవన్, పాత్రికేయులు అఖి, హేమంత్ కుమార్, అప్పు, ప్రవీణ్, జయకుమార్ ఐరాల చిన్న, కిషోర్ పాల్గొన్నారు.

పారిశుద్ధ్య నిర్వహణ పనులను సక్రమంగా చేపట్టాలి

మంచినీటి ట్యాంకులు క్రమం తప్పకుండా శుభ్రం చేసి, క్లోరినేషన్ చేయించాలి

విశాలాంధ్ర-పెద్దపంజాణి: గ్రామపంచాయతీలలో జరుగుతున్న ప్రత్యేక పారిశుద్ధ్య నిర్వహణ పనులను జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్ రావు తనిఖీ చేశారు. రాయల పేట చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని సందర్శించారు. గ్రామ పంచాయతీలో జరుగుతున్న పారిశుద్ధ్య నిర్వహణ పనులను తనిఖీ చేసి పంచాయతీ కార్యదర్శికి పలు సూచనలు జారీ చేశారు. మంచినీటి ట్యాంకులను క్రమము తప్పకుండా క్లీనింగ్ చేసి క్లోరినేషన్ చేయించాలని ఎక్కడా పారిశుధ్య నిర్వహణ లోపాలు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. హొటల్స్ వారు తప్పనిసరిగా డస్ట్ బిన్స్ ఏర్పాటు చేసుకోవాలని రోడ్డు పక్కన చెత్త చెదారము వెయ్యరాదని కచ్చితంగా ఈ ఆదేశాలను అందరూ పాటించేలాగా పంచాయతీ కార్యదర్శులు చర్యలు తీసుకోవాలని అన్నారు. పంచాయతీ కార్యదర్శులు ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది త్రాగునీటి నాణ్యత పరీక్షలను క్రమం తప్పకుండా నిర్వహించాలని అన్నారు. సచివాలయ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల సర్వీసులను వారికి సకాలంలో అందజేయాలని విధి నిర్వహణలో ఎవరు నిర్లక్ష్యం వహించ రాదని బాధ్యతతో అందరూ సమయపాలన పాటిస్తూ అన్ని సర్వీసులు ప్రజలకు అందించాలని ఆయన ఆదేశించారు.ఎంపీడీవో బాలాజీ, పంచాయతీ విస్తరణ అధికారి శారదా దేవి, రాయలపేట గ్రామపంచాయతీ సర్పంచ్ అరుణ, పంచాయతీ కార్యదర్శి రెడ్డి ప్రకాష్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పారదర్శకంగా భూముల రీ సర్వే

- ఆర్డీవో భానుప్రకాశ్ రెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు భూముల రీసర్వే పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు శ్రీకాళహస్తి ఆర్డీవో భానుప్రకాశ్ రెడ్డి చెప్పారు. శ్రీకాళహస్తి మండలం మన్నవరంలో శుక్రవారం రీ సర్వే గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్బంగా ఆర్డీవో భానుప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల్లో దీర్ఘ కాలికంగా భూ సమస్యలు ఉన్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అత్యధికంగా భూముల సమస్యలు వస్తున్నాయన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర భూముల రీ సర్వే చేయాలని నిర్ణయించిందన్నారు. ఈ రీ సర్వే రైతుల సమక్షంలోనే వివాదాలకు తావులేకుండా రెవిన్యూ సిబ్బంది చేస్తోందన్నారు. మొదటి విడతలో భాగంగా ఎర్రగుడిపాడు రెవిన్యూ పరిధిలో రీ సర్వే పూర్తి చేశామన్నారు. రెండవ విడతలో మన్నవరంలో 4,125 ఎకరాలు, కొత్తపల్లి చింతలలో 425 ఎకరాల్లో రీ సర్వే చేస్తున్నామన్నారు. ఇందుకోసం మన్నవరం పరిధిలో ఆరు, కొత్తపల్లిచింతల పరిధిలో రెండు బృందాలు ఏర్పాటు చేశామన్నారు. ఒక్కో బృందంలో వీఆర్వో, విలేజ్ సర్వేయరు, వీఆర్ ఏ సభ్యులుగా ఉంటారన్నారు. మొదటగా గ్రామ సభ ఏర్పాటు చేసి రీ సర్వే మొదలు పెడతామన్నారు. రైతుల నుంచి ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఈ సభలో స్వీకరిస్తామన్నారు. రీ సర్వేలో ఏవైనా అభ్యంతరాలు ఉంటే రైతులు తెలియచేయాలని ఆర్డీవో బానుప్రకాశ్ రెడ్డి కోరారు. రీ సర్వే పూర్తయిన గ్రామాల్లో రైతుల జాబితా ప్రదర్శిస్తామన్నారు. ఇందులో ఏవైనా అభ్యంతరాలు ఉంటే స్వీకరిస్తామన్నారు. రైతులు ఈ అవకాశం వినియోగించుకోవాలని ఆర్డీవో భానుప్రకాశ్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి ఇన్ ఛార్జి తహసీల్దారు ప్రేమ్ కుమార్, ఐఏఎస్ రాంప్రసాద్, మండల సర్వేయరు పురుషోత్తం, వీఆర్వో వినోద్ కుమార్, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

13న డా. బి.ఆర్ అంబేద్కర్ గురుకులం ప్రవేశ పరీక్షలు

విశాలాంధ్ర-కుప్పం: కడపల్లి డా. బి.ఆర్ బాలుర గురుకులం ప్రవేశ పరీక్షలు ఈ నెల 13న నిర్వహించనున్నట్లు కడపల్లి, విజలాపురం ప్రిన్సిపల్ కె విక్రమ్ తెలిపారు. కడపల్లి డా. బి.ఆర్ బాలుర గురుకులం లో ప్రవేశ పరీక్షలు ఉదయం 10 గంటల నుంచి 12వరకు 5 వతరగతి వారికి, మధ్యాహ్నం 2 నుంచి నాలుగున్నర గంటలవరకు ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులకు ప్రవేశ పరీక్షలు జరగనున్నట్లు ఆయన తెలిపారు. ప్రవేశ పరీక్షలు కొరకు దరఖాస్తు చేసుకున్నవారు ఆన్‌లైన్ నందు హాల్‌టిక్కెట్లు డౌన్‌లోడ్ సీబీసుకుని పరీక్షకు హాజరు కావాలని కె విక్రమ్ తెలిపారు.

శ్రమను గుర్తించి సరైన ప్రోత్సాహం ఇవ్వాలి

ఎమ్మెల్యేకు ఆర్పీల వినతి

విశాలాంధ్ర-పలమనేరు: పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా)లో పనిచేస్తున్న రిసోర్స్ పర్సన్ల శ్రమను గుర్తించి ప్రభుత్వం సరైన ప్రోత్సాహం ఇవ్వాలని ఆర్పీలు డిమాండ్ చేశారు. ఆ మేరకు పలమనేరు ఎమ్మెల్యే కార్యాలయంలో తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని స్థానిక శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డిని శుక్రవారం కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ.... ఆర్పీల కాలపరిమితి రద్దు చేయాలని కోరారు. ప్రస్తుతం ఇస్తున్న 8 వేల గౌరవ వేతనాన్ని, 18 వేలకు పెంచి ఇవ్వాలన్నారు. ప్రధానంగా మహిళా వికాస్ యాప్ వల్ల సంఘ సభ్యులతో సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందున ఆ యాప్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా సీనియారిటీ కలిగిన ఆర్పి లకు సి ఓ లుగా సిఎల్ఆర్పిలుగా ప్రమోట్ చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని విన్నవించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ఆర్పీల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తన వంతు సహకరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్పీలు ధనలక్ష్మి, జ్యోత్స్న, షకీలా బేగం, కస్తూరి, లావణ్య, గాయత్రి,జమున, శ్యామల, జరీనా తదితరులున్నారు.

మండలంలో మొదలైన రాజకీయ రచ్చ..

స్పీడ్ బ్రేకర్ల తొలగింపు పేరుతో ఎంపీపీ ఇంటి ఎదుట రహదారి ధ్వంసం

వేసిన రోడ్డు బిల్లులు రాకూడదనే కూటమి ప్రభుత్వం చేస్తున్న కుట్ర

విశాలాంధ్ర-వి.కోట: కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక మండలం లో వ్యక్తి గత కక్ష్య సాధింపులు మొదలయ్యాయని ఎంపీపీ యువరాజ్ అన్నారు. గత ప్రభుత్వంలో వి.కోట-పేర్నాం బట్టు జాతీయ రహదారి లోని ఏడు చుట్లు కోట నుండి ఎంపీపీ స్వగ్రామం అయిన పసల మంద చింతమాకులపల్లి, అలాగే కాంచిమిట్లపల్లి మీదుగా బోయచిన్నాగన పల్లి, నాయకనేరి వరకు 3 కిలో మీటర్ల బి.టి. రోడ్డు ను సుమారు కోటీ 48 లక్షల వ్యయంతో నిర్మించారు. గతంలో దశాబ్దాల కాలంగా ప్రస్తుతం ఏర్పాటు చేసిన ఈ ఏడుచుట్ల కోట నుండి బోయచిన్నాగన పల్లి రోడ్డు రాళ్లు తేలిన గుంతలు పడి అధ్వాన్నంగా ఉండేది. కనీసం ద్విచక్ర వాహనంపై కూడా వెళ్లేందుకు అసౌకర్యం గా ఉండేది. ఇదే ప్రాంతంలో గతంలో రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందిన సంఘటన కూడాజరిగినట్లు నానుడి అయితే గత ప్రభుత్వం లో ఈ ప్రాంతం నుండి గెలిచిన వైకాపా ఎంపీపీ యువరాజ్ సుమారు కోటీ నలభై ఎనిమిది లక్షల రూపాయల తో సుమారు మూడు కిలోమీటర్ల రోడ్డు ను రెండు సంవత్సరాల క్రితం ఏర్పాటు చేశారు. కాగా ఈ రోడ్డు పైనే ఎంపిపి నివాసం ఉండటం ఒకటైతే ఆ ఇంటికి ఎదురుగా మరో రోడ్డు వెళుతుంది. అయితే అక్కడ మూడు రోడ్ల చిన్న కూడలి ఉండటంతో వాహనాల రాకపోకల వల్ల ప్రమాదాలను నివారించేందుకు ఎంపీపీ యువరాజ్ ఇంటికి అటు ఇటు కాస్త దూరంలో రెండు స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేశారు. అయితే ఆ స్పీడ్ బ్రేకర్లను తొలగించే నెపంతో కూటమి ప్రభుత్వం నాయకులు శుక్రవారం జేసీబీ తో తారు రోడ్డు ను తవ్వి స్పీడ్ బ్రేకర్లను తొలగించే నెపంతో రోడ్డు ను స్థానిక పీ ఆర్ ఏఇ ఆధ్వర్యంలో ధ్వంసం చేశారని ఎంపీపీ పేర్కొన్నారు. రాజకీయంగా ఎదుర్కొనే సాహసం చేయని నీతులు చెప్పే నాయకుడు చీప్ పాలిట్రిక్ కు పాల్పడుతూ ఉగ్రవాద ధోరణిలో వ్యక్తిగత కక్ష్య లకు పాల్పడుతున్నట్లు మాధ్యమాల్లో పేర్కొన్నారు. ఇదిలా ఉంటే వేసిన తారు రోడ్డు కు ఇంకా బిల్లు కాలేదని కావాలనే బిల్లులు రాకుండా చేయాలని రోడ్డు ను జేసీబి సాయంతో ధ్వంసం చేశారన్నారు. ఈ విషయమై న్యాస్థానాన్ని ఆశరయిస్తామని అలాగే రాష్ట్రపతి వరకు వెళ్లి న్యాయం కోరతామన్నారు. కాగా సంఘటనా స్థలానికి చేరుకున్న స్థానిక అర్బన్ సిఐ సోమశేఖర్ రెడ్డి ఎలాంటి గొడవలు జరగకుండా సిబ్బంది తో కలసి పరిస్థితి ని పర్యవేక్షించారు.

గోకుల కృష్ణ ఫార్మసీ కళాశాలలో ఘనంగా ఫార్మా ఫెస్ట్-2025

విశాలాంధ్ర-సూళ్లూరుపేట: స్థానిక గోకుల కృష్ణ ఫార్మసీ కళాశాలలో శుక్రవారం నాడు ఫార్మా ఫెస్టను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కళాశాల సెక్రటరీ సి.శ్రీనివాస బాబా మరియు కళాశాల కోశాధికారి చీరాల శాసన సభ్యులు మద్దులూరి మాల కొండయ్య హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభమయ్యింది. తదుపరి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బాలగాని పవన్ కుమార్ ప్రారంభోత్సవంలో ఫార్మా ఫెస్ట్ ఆవశ్యకతను వివరించి మరియు కళాశాలకు న్యాక్ "ఏ" గ్రేడ్ సాధించడంలో పాత్ర పోషించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. తదుపరి కళాశాల కళాశాల సెక్రటరీ సి.శ్రీనివాస బాబా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఫార్మా రంగంలో చాలా అవకాశాలు ఉన్నాయని బాగా కష్టపడి ఆ అవకాశాలను సద్వినియోగ పరుచుకోవాలని అన్నారు. తదుపరి కళాశాల కోశాధికారి చీరాల శాసన సభ్యులు మద్దులూరి మాల కొండయ్య విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ కరోనా సమయంలో ఫార్మాసిస్టులు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ అడ్వైసర్ రమేష్ పాల్గొని విద్యార్థులకు దిశా నిర్దేశం చేసారు. తదుపరి విశ్వవిద్యాలయ పరీక్షలలో ప్రతిభ కనబరచిన 27 మంది విద్యార్థులకు మెడల్ మరియు ప్రశంసా పత్రాన్ని అందచేశారు. ఫార్మా ఫెస్ట్ లో భాగంగా విద్యార్థులకు వివిధ ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందచేశారు. కళాశాల అకాడమిక్ అడ్వైసర్ పి.వి రమేష్ ని యాజమాన్యం సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సురేష్, గుర్రం మనోహర్, ఫార్మసీ అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని ఫార్మా ఫెస్టను విజయవంతం చేసారు.

నేడు పుత్తూరు రూరల్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర-పుత్తూరు: పుత్తూరు విద్యుత్ సబ్‌స్టేషన్ రూరల్ పరిధిలోని పైడిపల్లి, పరమేశ్వర మంగళం, దిగువ పుత్తూరు (మరాఠీ గేట్) సబ్‌స్టేషన్ పరిధిలో శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 గంట వరకు లైన్ మరమ్మత్తులు కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని, టి.రవికుమార్ రూరల్ ఏఈ తెలిపారు. అసౌకర్యానికి చింతిస్తున్నామన్నారు. విద్యుత్ వినియోగదారులు తమకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

జనసేన ఆధ్వర్యంలో పూలే జయంతి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జనసేన పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్ ఛార్జి వినుత కోటా ఆధ్వర్యంలో శుక్రవారం జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన పోరాటాలను ఈ సందర్బంగా గుర్తు చేసుకున్నారు. పూలే ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పేట చంద్రశేఖర్, కావలి శివకుమార్, లక్ష్మి, రాజ్యలక్ష్మి, రవికుమార్ రెడ్డి, వెంకట రమణ యాదవ్, హేమంత్, జ్యోతీరామ్, సురేష్, దినేష్, ఉదయ్, దుమ్ము రాయల్, మని, నవీన్, లోకేష్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి సబ్‌స్టేషన్ పరిధిలో శనివారం విద్యుత్‌సరఫరాకు అంతరాయం కలుగుతున్నట్లు తిరుపతి రూరల్ ఈఈ చిన్నరెడ్డెప్ప తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. అందులో భాగంగా 33/11కేవీ సబ్‌స్టేషన్ మరమ్మతులు, లైన్ల మరమ్మతులు చేస్తున్న కారణంగా ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు శ్రీకాళహస్తి పట్టణం, శ్రీకాళహస్తి రూరల్, కేవీబీపురం, బుచ్చినాయుడుకండ్రిగ, ఏర్పేడు, తొట్టంబేడు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందన్నారు. ఇందుకు వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

వెల్లంపల్లిలో అంగన్వాడి పిల్లలకు ఎంఎల్‌ఏ చేతుల మీదుగా అన్నప్రాసన

విశాలాంధ్ర-దక్కిలి: దక్కిలి మండలంలోని దేవుని వెల్లంపల్లి అంగన్వాడీ కేంద్రంలో ఎంఎల్ఏ చేతుల మీదుగా అంగన్వాడి పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమం జరిగిందని వెంకటగిరి ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిని సిడిపిఓ షంషాద్ బేగం తెలియజేశారు. ఈ సందర్భంగా బేగం తెలియజేస్తూ పోషణ్ పక్వాడ్‌లో భాగంగా శుక్రవారం దక్కిలి మండలంలోని దేవుని వెల్లంపల్లి గ్రామంలో అంగన్వాడి పిల్లలకు ఎంఎల్ఏ కురుగొండ్ల రామకృష్ణ అన్నప్రాసన చేస్తారు. ఈ సందర్భంగా కురుగొండ్ల 7 నెల నుండి పిల్లలకు అనుబంధ పోషక లు గల ఆహారాన్ని ఇవ్వాలని తెలియజేశారని సిడిపిఓ షంషాద్‌బేగం తెలియజేశారు.

ఏకాంబర కుప్పం రైల్వే ఓవర్ బ్రిడ్జి ప్రతిపాదనలు సిద్ధం చేసి పూర్తి చేయండి

- రైల్వే మరియు ఆర్ అండ్ బి అధికారులకు నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ ఆదేశం

విశాలాంధ్ర-పుత్తూరు: నగరి నియోజకవర్గం లో రైల్వే క్రాస్ లు ఉన్న నగరి మున్సిపాలిటీ ఏకాంబరకుప్పం రైల్వే లెవెల్ క్రాస్ (49) వద్ద ఓవర్ బ్రిడ్జి, పుత్తూరు రైల్వే లెవెల్ క్రాస్ (55) మరాఠి గేట్ వద్ద అండర్ బ్రిడ్జి, పుత్తూరు ఆర్ డి ఎం రైల్వే క్రాస్ (56) వద్ద ఓవర్ బ్రిడ్జి, వడమాలపేట మండలం పూడి క్రాస్ (67) వద్ద ఓవర్ బ్రిడ్జి ప్రతి పాదనలు సిద్ధం చేసి, పనులు మంజూరు అయి పూర్తి అయ్యేట్లు చూడాలని నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ ఆర్ అండ్ బి మరియు రైల్వే, కన్సల్టెన్సీ లను ఆదేశించారు. శుక్రవారం ఎమ్మెల్యే స్వగృహం లో అధికారులతో సమీక్షించి పలు సూచనలు చేసారు.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం సహకారం తో రైల్వే ఓవర్, అండర్ బ్రిడ్జి నిర్మించి ప్రజల కష్టాలు తీరుస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఓవర్ బ్రిడ్జి నిర్మించే ప్రాంతం లో లైట్ వెహికల్ కోసం సబ్ వే లు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ సమీక్ష లో.చిత్తూరు ఆర్ అండ్ బి ఈఈ శ్రీనివాసులు, తిరుపతి ఆర్ అండ్ బి ఈఈ -మధుసూదన్ పుత్తూరు డి ఈ అమరనాథ్ తదితరులు పాల్గొన్నారు.

డిఫెన్స్ సర్వీసెస్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

- జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులు

విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్ : ఈనెల ఏప్రిల్ 13న జిల్లాలో జరగనున్న యూపీఎస్సీ కంబైన్డ్ డిఫెన్స్ సర్వీసెస్ ఎగ్జామినేషన్(1) 2025, నేషనల్ డిఫెన్స్ అకాడమీ, నావల్ అకాడమీ ఎగ్జామినేషన్(1) 2025 సంబంధించిన పరీక్షలకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేయడం జరిగిందని జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు పేర్కొన్నారు. శుక్రవారం తిరుపతి కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు సంబంధిత అధికారులతో 13న జరగనున్న యూపీఎస్సీ పరీక్షల నిర్వహణపై డిఆర్ఓ సమీక్ష నిర్వహించి మాట్లాడుతూ ఈ నెల 13వ తేదిన 3 సెంటర్లలో నిర్వహించనున్న యూపీఎస్సీ పరీక్షలు కంబైన్డ్ డిఫెన్స్ సర్వీసెస్ ఎగ్జామినేషన్(1) 2025 ఉ. 9.00 నుండి ఉ 11.00, మ. 12.30 నుండి మ 02.30, సా. 4.00 నుండి మ. 6.00 (3 సెషన్స్) నేషనల్ డిఫెన్స్ అకాడమీ %à% నావల్ అకాడమీ ఎగ్జామినేషన్(1) 2025, ఉ.10.00 నుండి మ 12.30, మ. 2.00 నుండి సా. 4.30 వరకు పరీక్షలు జరగనున్న నేపథ్యంలో ఏర్పాట్లు పూర్తి అయ్యాయని పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. తిరుపతి జిల్లాలో ఈ పరీక్షలకు 3 సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందనీ 973 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని తెలిపారు. ఈ పరీక్షల కొరకు ఒక డిప్యూటీ తాసిల్దార్ ను లైజన్ అధికారిగా వ్యవహరిస్తారని తెలిపారు. పరీక్షా కేంద్రాలలోకి మొబైల్ ఫోన్, ఎలక్ట్రానిక్ పరికరాలు, ఎలక్ట్రానిక్ వాచ్ లు, వైర్లెస్ హెడ్ సెట్స్, తదితర ఎలక్ట్రానిక్ వస్తువులు అనుమతి ఉండదని , పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాటు, ఆర్టీసి బస్సు సౌకర్యం,విద్యుత్ అంతరాయం లేకుండా సంబందిత శాఖల అధికారులు చూడాలని, త్రాగు నీరు, టాయిలెట్స్ సక్రమంగా ఉండాలని, అభ్యర్థుల సౌకర్యార్థం సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునే విధంగా ఆర్టిసి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. పరీక్షా కేంద్రముల వివరాలు:50005. శ్రీ పద్మావతి బాలికల ఉన్నత పాఠశాల, టిటిడి, వెస్ట్ చర్చి రోడ్డు, బాలాజీ కాలనీ, తిరుపతి.50001 శ్రీ పద్మావతి మహిళా జూనియర్ కళాశాల, (వింగ్-'ఏ'), శ్రీ పద్మావతి గెస్ట్ హౌస్ దగ్గర, ఎస్పిడబ్ల్యూ డిగ్రీ కళాశాల పక్కన, తిరుపతి.50002 శ్రీ పద్మావతి మహిళా జూనియర్ కళాశాల, (వింగ్-'బి'), శ్రీ పద్మావతి గెస్ట్ హౌస్ దగ్గర, ఎస్పిడబ్ల్యూ డిగ్రీ కళాశాల పక్కన, తిరుపతి. ఈ సమావేశంలో ఆర్డీవో తిరుపతి రామ్మోహన్, యూపీఏసీ నుండి ఎన్.కె. స్వామి, డిప్యూటీ సెక్రటరీ, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

రాహు-కేతు పూజల్లో శాసనసభ ఉప సభాపతి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయంలో నిర్వహించే రాహు-కేతు సప్పదోష నివారణ పూజల్లో శుక్రవారం రాష్ట్ర శాసనసభ ఉప సభాపతి రఘు రామకృష్ణం రాజు కుటుంబ సభ్యులతో కలసి పాల్గొన్నారు. అంతకు మునుపు ఆలయ కార్యనిర్వహణాధికారి టి.బాపిరెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్, టీడీపీ నేత రంగినేని చెంచయ్యనాయుడు వీరికి దక్షిణ గోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికారు. రాహు-కేతు సర్పదోష నివారణ పూజల అనంతరం స్వామి అమ్మవార్ల ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేశారు. మృత్యుంజయస్వామి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. అదేవిధంగా స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేత మేళాగారం సుబ్రహ్మణ్యంరెడ్డి, టీడీపీ నేతలు, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

మహాత్మ జ్యోతిబాపూలేకి ఘన నివాళి

- స్త్రీల విద్య కోసం ఎనలేని కృషి చేసిన పూలే
- జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్
- బడుగు బలహీన సంక్షేమం కోసం కృషి చేసిన వ్యక్తి జ్యోతిబాపూలే
- యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్

విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్ : మహాత్మా జ్యోతిబా పూలే స్త్రీల విద్య కోసం ఎనలేని కృషి చేసిన మహానీయుడు అని జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ తెలిపారు. శుక్రవారం జ్యోతిబా పూలే 199 వ జయంతి సందర్భంగా బాలాజీ కాలనీలోని సర్కిల్ నందు ఏర్పాటు చేసిన జ్యోతిబా పూలే విగ్రహానికి జిల్లా జాయింట్ కలెక్టర్ పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో డిఆర్ఓ నరసింహులు తో కలిసి జాయింట్ కలెక్టర్, జ్యోతిబాపూలే చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ 1827 ఏప్రిల్ 11వ తేదీన మహారాష్ట్ర లోని సతారా జిల్లాలో జన్మించి ఎన్నో ఒడుదుడుకులు ఎదుర్కొన్నారని తెలిపారు. స్త్రీలకు విద్య అవసరాన్ని గుర్తించి ఆ దిశగా ఎనలేని సేవలు చేసిన మహా మనిషి జ్యోతిబాపూలే అని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరక జ్యోతిబాపులే 199వ జయంతి కార్యక్రమంను అధికారికంగా ఘనంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఆనాటి సామాజిక పరిస్థితులు నేపథ్యంలో సాంఘిక సంస్కరణలకు శ్రీకారం చుట్టిన మహోన్నత వ్యక్తి అన్నారు. 1848 వ సంవత్సరంలో మహిళల విద్య కొరకు ఒక ప్రత్యేక పాఠశాలను ఏర్పాటు చేశారని తెలిపారు. "సత్య శోద క" సమాజం ను ఏర్పాటు చేసి సమాజంలో అణగారిన వర్గాలు కూడా ఇతర అభివృద్ధి చెందిన వర్గాలతో సమానంగా అభివృద్ధి చెందాలని అందరి సమానత్వం కోసం కృషి చేశారని అని తెలిపారు. జిల్లాలో 600 మందికి బీసీ, కాపు, ఈడబ్ల్యూఎస్ వర్గాల లబ్ధిదారులకు 14.318 కోట్ల రుణాల చెక్కును లబ్ధిదారులకు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిబాపూలే బడుగు, బలహీన వర్గాల వారికి ఎంతగానో కృషి చేసారని, వారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు నడవాలని తెలిపారు. రాబోయే తరాల భవిష్యత్ కోసం ఎస్సి, ఎస్టి, బిసి, మైనార్టీ వర్గాలకి రాష్ట్ర ముఖ్యమంత్రి అన్ని సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు. స్త్రీలకు విద్యను అందించాలనే ఉద్దేశంతో మహిళలకు విద్య కొరకు ప్రత్యేక పాఠశాలను ఏర్పాటు చేసిన వ్యక్తి అని అన్నారు. స్వాతంత్రానికి పూర్వమే మహాత్మా అని పేరుతో పిలవబడ్డారని తెలిపారు. డిఆర్ఓ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిబాపూలే చూపించిన మార్గంలో మన మందరం సమాజం కోసం పాటుపడాలి అని ప్రజలలో చైతన్యం తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధి కారి రాజేంద్ర కుమార్ రెడ్డి, బీసీ కార్పొరేషన్ ఈఓ బాబు రెడ్డి, డిప్యూటీ కమీషనర్ అమరయ్య, వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ సిఆర్ రాజన్, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ సదా శివం, రజక వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్లు మదన్ మోహన్, చంద్రన్న, వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ చెన్నా రెడ్డి, మాజీ మంత్రి పరసారత్నం, సంబంధిత అధికారులు, బి.సి. సంక్షేమవసతి గృహాలవార్డెన్లు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ఏపీపీఎస్సీ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

- జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు

విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్ : ఈనెల ఏప్రిల్ 12, 13న జిల్లాలో జరగనున్న ఏపీపీఎస్సీ కంప్యూటర్ ప్రోఫిషియన్సీ టెస్ట్ (సిపిటి) సంబంధించిన పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు సంబంధిత అధికారులతో రేపు జరగనున్న ఏపీపీఎస్సీ పరీక్షల నిర్వహణపై సమీక్ష నిర్వహించి మాట్లాడుతూ ఈ నెల 12, 13వ తేదిలలో ఒక సెంటర్ లో నిర్వహించనున్న ఏపీపీఎస్సీ పరీక్షలు ఉ. 9.30 నుండి ఉ 10.30, మ. 1.00 నుండి మ 02.00 వరకు సా. 4.30 నుండి 5.30 (3 సెషన్స్) వరకు పరీక్షలు జరగనున్న నేపథ్యంలో ఏర్పాట్లు పూర్తి అయ్యాయని పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. తిరుపతి జిల్లాలో ఈ పరీక్షలకు ఒక సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందనీ 600 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని తెలిపారు. ఈ పరీక్షల కొరకు ఒక డిప్యూటీ తాసిల్దార్ ను లైజన్ అధికారిగా వ్యవహరిస్తారని తెలిపారు. పరీక్షా కేంద్రాలలోకి మొబైల్ ఫోన్ తదితర ఎలక్ట్రానిక్ వస్తువులు అనుమతి ఉండదని, పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాటు, ఆర్టీసి బస్సు సౌకర్యం, విద్యుత్ అంతరాయం లేకుండా సంబందిత శాఖల అధికారులు చూడాలని, త్రాగునీరు, టాయిలెట్స్ సక్రమంగా ఉండాలని, అభ్యర్థుల సౌకర్యార్థం సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునే విధంగా ఆర్టిసి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. పరీక్షా కేంద్రముల వివరాలు: 1004 శ్రీ వెంకటేశ పెరుమాళ్ కాలేజీ అఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, కార్వేటి నగరం రోడ్, చిన్నరాజ కుప్పం, పుత్తూరు, తిరుపతి జిల్లా. ఈ సమావేశంలో ఏపీపీఎస్సీ నుండి కె. శ్రీనివాస రావు, సెక్షన్ ఆఫీసర్, ఎం. రామాజీ, అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ మరియు సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

పారంపర్య,ఆయుర్వేద వైద్య విధానాలు భవిష్యత్తు తరాలకు అందించాలి

- రిజిస్ట్రార్ భూపతి నాయుడు

ధన్వంతరికి జ్యోతి ప్రజ్వలన, పూజ చేసి ముగించిన సాంప్రదాయ వైద్య సదస్సు

- ఎస్వీయూలో నేటితో ముగిసిన అంతర్జాతీయ సదస్సు

విశాలాంధ్ర - తిరుపతి : శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ వృక్ష శాస్త్ర విభాగం,పారంపర్య వైద్య మహా సంఘం సంయుక్తంగా "సాంప్రదాయ ఔషధం : ఆధునిక, సహజ చికిత్సల ఏకీకృత విధానం" అనే అంశంపై మూడు రోజులు పాటు నిర్వహించిన అంతర్జాతీయ సదస్సును ధన్వంతరికి పూజ చేసి ముగింపు పలికారు.ముగింపు సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య మాదాల భూపతి నాయుడు మాట్లాడుతూ పారంపర్య వైద్య విధానాలు, వాటిలో ఉపయోగించే ఔషధలు ప్రపంచానికి అందించాలన్నారు.స్పిరిచువల్ హీలింగ్ కి అనుసంధానం కేవలం ఆయుర్వేదం,పారంపర్య వైద్య విధానాలు కీలకం అన్నారు. ఇండియన్ హెరిటేజ్ కు ఆయుర్వేదం,పారంపర్య వైద్యం అత్యవసరం. కార్యక్రమ నిర్వాహకురాలు ఆచార్య కామాక్షి మాట్లాడుతూ మూడు రోజుల పాటు జరిగిన ఈ సదస్సులో వెలువరించిన వైద్య విధానాలు మూలికల వివరాలు గ్రంథస్థం చేసి భవిష్యత్ తరాలకు అందిస్తామన్నారు.ఇలాంటి సదస్సును భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని ఆమె తెలిపారు.అమెరికా ఎన్నారై,ఎస్వీయూ బయో కెమిస్ట్రీ పూర్వ విద్యార్థి డా.కామేశ్వరరావు బద్రి మాట్లాడుతూ సాంప్రదాయ వైద్యంలో ఉపయోగించే మూలికల మూలాలను బయో కెమిస్ట్రీ ద్వార అనాలసిస్ చేసి గ్రంథస్థం చేస్తామని తెలిపారు.అనంతరం సదస్సులో అత్యుత్తమంగా నిలిచిన పరిశోధన పత్రాలకు ఎక్సలెన్సీ అవార్డులను,యువ పరిశోధకులకు యంగ్ సైంటిస్ట్ అవార్డులను ప్రధానం చేశారు.అదే విధంగా సదస్సు సందర్భంగా ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ స్టాల్స్ లో నగరవాసులు,అధ్యాపకులు, విద్యార్థులు,ఇతరులు సందడి చేశారు.ఈ కార్యక్రమంలో ఆచార్యులు నాగలక్ష్మి దేవమ్మ, విజయ,వేణు,అంకన్న తదితరులు పాల్గొన్నారు.

శ్రీ సిటీలో పరిశ్రమల విద్యుత్ వినియోగదారుల సదస్సు

సదస్సులో పాల్గొన్న ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ

విశాలాంధ్ర- సత్యవేడు: ఆంధ్రప్రదేశ్ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (ఏపీఎస్పీడీసీఎల్) తిరుపతి సూపరింటెండింగ్ ఇంజనీర్ పి.సురేంద్ర నాయుడు శుక్రవారం శ్రీసిటీలో నిర్వహించిన పరిశ్రమల విద్యుత్ వినియోగదారుల సదస్సులో పాల్గొన్నారు.విద్యుత్ వినియోగం, సరఫరా, ఇతర విద్యుత్ సమస్యలపై పరిశ్రమల ప్రతినిధులతో ఆయన చర్చించారు. పరిశ్రమ వర్గాల పలు సందేహాలను నివృత్తి చేశారు. అలాగే విద్యుత్ సరఫరా అంతరాయాన్ని అరికట్టి, మెరుగైన సరఫరా అందించడంపై ట్రాన్స్కో పుత్తూరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మరియు స్థానిక ఏడీలు, ఏఈలకు పలు సూచనలు, ఆదేశాలు ఇచ్చారు. పరిశ్రమల విద్యుత్ వినియోగదారులు సిబ్బందికి సహకరించాలని కోరారు.